ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ బుధవారం, 15 మే 2024 సంపుటి: 17 సంచిక: 64 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

400 సీట్లు లక్ష్యంకోసం పోరాడుతున్నాం

బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,మే14: లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో మిగతా 2లో..

బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుంది

బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా

మహబూబ్‌నగర్,మే14: తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా మిగతా 2లో..

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

వారణాసిలో మోడీ నామినేషన్

వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ

సొంత ఇల్లు, కారు లేని మోడీ

రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు

అఫిడవిట్‌లో ప్రకటించిన ప్రధాని

కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి

ఎన్డీఏ నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు

కాశీతో నా అనుబంధం ప్రత్యేకం

ఎమోసనల్ వీడియో పోస్ట్ చేసిన మోడీ

వారణాసి,మే14: సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు మిగతా 2లో..

ఎన్డీఏకు 400 సీట్లు పక్కా

కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం ఖాయం

గ్యారేజీ నుంచి కారు రావడం కష్టం

బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

హైదరాబాద్,మే14: త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు బీజేపీకే మిగతా 2లో..

13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

కంటోన్మెంట్‌లో 20వేల మెజార్టీ సాధిస్తున్నాం

బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు

మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

రేషన్ షాపులను పటిష్టపరుస్తాం

సన్నబియ్యంతో పాటు మరిన్ని సరుకుల అమ్మకం

రైతు రుణమాఫీపై బ్యాంకర్లతో చర్చిస్తాం

ైతులను ఒకేసారి రుణవిముక్తులను చేస్తాం

సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే14: పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం మిగతా 2లో..

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

బిజెపి అక్షణ్ అతిగా ఊహించుకుంటున్నారు

బిజెపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లోఉన్నారు

మీడియా సమావేశంలో జగ్గారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,మే14: లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఓటర్లు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారని అన్నారు. ఎన్ఇనకలు ప్రశాంత నిర్వహణకు తాము కూడా సహకరించామని అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగేంచేలా ప్రవర్తించలేదని చెప్పారు. పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా మిగతా 2లో..

హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణికుల రాక

పంతంగి టోల్‌గేట్ వద్ద భారీగా రద్దీ

ఎల్బీనగర్-మియాపూర్ మధ్య మెట్రోకు తాకిడి

హైదరాబాద్,మే14: విజయవాడ -హైదరాబాద్ రహదారిపై మరోమారు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ సహా తెలంగాణ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచే వాహనాల రాక మొదలయ్యింది. ఈక్రమంలో మంగళవారం ఉదయం నుంచి వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీలో ఓటింగ్ ముగియడంతో ఓటర్లు తమ మిగతా 2లో..

రాగల మూడు రోజుల్లో తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,మే14: తెలంగాణలో రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో మిగతా 2లో..

ఎన్నికలు ముగిశాక ఎంఐఎం రిగ్గింగ్

రియాసత్ నగర్ బూత్ 40లో ఈ ఘటన

హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలత ఆరోపణ

హైదరాబాద్,మే14: తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తరువాత ఎంఐఎం నేతలు రిగ్గింగ్ చేశారని హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత సంచలన ఆరోపణలు చేశారు. చంద్రాయణ్ గుట్టలోని రియాసత్ నగర్ బూత్ నంబర్ 40లో రిగ్గింగ్ జరిగిందని ఆమె ఆరోపించారు. ఆ సమయంలో ఒక్క అధికారి, పోలీసు కూడా అక్కడ లేరని పేర్కొన్నారు. హిజాబ్ ధరించి ఉన్న దాదాపు 150కి పైగా యువతులు, మహిళల్ని వేరే చోటు నుంచి తీసుకొచ్చి వారితో దొంగ ఓట్లు వేయిస్తున్నారని సమాచారం అందగానే అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ పదే పదే హిట్లర్ పేరు ప్రస్తావిస్తారు.. హిట్లర్ రాజ్యమంటే ఇలాగే ఉంటుందంటూ మండిపడ్డారు. బతికున్న ఎంతో మందిని చనిపోయారని చెబుతూ ఓటు వేయకుండా అడ్డుకున్నారని, రాక్షస రాజ్యానికి అంతం లేదా అని ప్రశ్నించారు. ఎంత పిలిచినా తలుపులు తెరవలేదు.. తాను పోలింగ్ బూత్ కు వెళ్లగా రిగ్గింగ్ జరిగినట్లు గుర్తించానని, అక్కడ పోలీసులు, అధికారులు లేరని మాధవీలత తెలిపారు. కిటికీల నుంచి వీడియోలు తీయగా.. రిగ్గింగ్ జరిగినట్లు, లోపలు మనుషులు ఉన్నట్లు గుర్తించామన్నారు. తాను ఎక్కడికి వెళ్తే అక్కడికి ఎంఐఎం మనుషులు, పోలీసులు వస్తున్నారని.. సెక్యూరిటీగా బీజేపీ కార్యకర్తలు ఉంటే, వారిపై సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం వారికి మద్దతుగా నిలిచారని, గంటసేపు తాను అక్కడే ఉండగా.. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వచ్చి ఎంత సేపు డోర్ కొట్టినా, పిలిచినా లోపల నుంచి ఎవరూ స్పందించకపోవడం మిగతా 2లో..

12 నుంచి 14 ఎంపి సీట్లు గెలుస్తున్నాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

జయశంకర్ భూపాలపల్లి,మే14: జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మధన్యమైం దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీచేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

కవితకు మరోమారు నిరాశ

మే 20వరకు కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ,మే14: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎల్సీ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బియిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం మిగతా 2లో..

దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా

ఇండియా, ఎన్డీఏ కూటమిలకు షాక్ తప్పదు

బీఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి

కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు

బీఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు

కేసీఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు

మీడియా సమావేశంలో కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,మే14: పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ మిగతా 12లో..

సంపాదకీయం

కాంగ్రెస్ కూటమి నేతల ప్రేలాపనలు !

దేశంలో పార్లమెంట్ ఎన్నికలు నాలుగు దశల్లో పూర్తి అయ్యాయి. మరో మూడు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. జూన్4న ఎన్నికల ఫలితాలు వస్తాయి. తామే అధికారంలోకి వస్తున్నామని ఇండియా కూటమి నేతలు భావిస్తున్నారు. 4న ఫలితాల తరవాత 5న జైలునుంచి బయటకు వస్తానని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చెబుతున్నారు. ఈ దశలో ఇప్పటికీ ఇండియా కూటమి నేతల్లో ఐక్యత కానరావడం లేదు. అలాగే దేశ ప్రయోజనాల విషయంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పాక్ వద్ద అణుబాంబు ఉందని కాంగ్రెస్ నేత మనిశంకర్ అయ్యర్, కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాలు చేసిన ప్రకటనలు దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మన రక్షణ సంపత్తిని తక్కువ చేసి చూపేలా..పాక్‌ను వెనకేసుకుని వచ్చేలా ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ దేశద్రోహానికి పాల్పడ్డారనే చెప్పాలి. ఇలాంటి వారితో ఇండియా కూటమిని నడుపుతున్న కాంగ్రెస్ దేశానికి ఎలాంటి భరోసా ఇస్తుందన్నది అనుమానమే. దేశ రక్షణ విషయంలో చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రజల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న వారికి గట్టి బుద్ధి చెప్పాల్సి ఉంది. ఓ వైపు పాక్‌లో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆక్రమిత కాశ్మీర్‌లో ఆందోళనలు ఉధృతం అయ్యాయి. వారంతా పాక్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. తమను భారత్‌లో విలీనం చేయాలని కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితులు గమనించకుండా పాక్ గాజులు వేసుకోలేదని వ్యాఖ్యలు చేయడం మన బలగాలను తక్కువ చేయడం తప్ప మరోటి కాదు. నిజానికి కాశ్మీర్ నేతలు ఎప్పుడూ పాక్ పక్షమే. వారు తిన్నింటివాసాలు లెక్కపెట్టే రకం. ఫరూక్ అబ్దుల్లా కావచ్చు..మెహబూబా ముఫ్తీ కావచ్చు... వారికి పాక్‌పైనే ప్రేమ ఎక్కువ. పాక్‌పై ఈగ వాలకుండా శల్యసారథ్యం చేస్తుంటారు. ఈ క్రమంలో కాంగ్రెస్ తమ కూటమి నేతలకు హితబోధ చేయాలి. పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని హెచ్చరించాలి. దేశానికి రాజకీయంగా ప్రత్యామ్నాయశక్తిగా ఎలా అవతరించాలో..ప్రజలకు అండగా ఉండడానికి..వారిలో నమ్మిక కలిగించడానికి ఎలాంటి చర్యలకు ఉపక్రమించాలో చర్చించాలి. గతంలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకుని, దేశానికి దిశదశను చూపే దార్శనికతను ప్రదర్శించాలి. అధికారంలో ఉన్న బిజెపి మైనార్టీలను అణచివేస్తున్నారనీ, గాంధీజీని హత్య చేసిన వాళ్లను కీర్తిస్తున్నారంటూ కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు సంధించడం ద్వారా లాభం లేదు. అలా అయితే కాంగ్రెస్ హయాంలో హిందువులు ఊచకోతకు గురయ్యారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం, మైనారిటీలపై క్రూరంగా దాడులు చేయడం, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడమేనా అని మోడీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేయడం ద్వారా గత పాపాలను కడిగేసుకోలేమని కాంగ్రెస్ గుర్తించి ఉంటే బాగుండేది. మోడీ చేస్తున్నది ప్రజా కంటక పాలన అయితే...దాని గురించి గట్టిగా చర్చించి ఓ రాజకీయ సందేశం ఇవ్వాల్సన అవసరం ఉంది. అదికూడా ప్రజలు నమ్మగలగాలి. దేశంలో ఎన్నికలు తుదిదశకు చేరుకుంటున్న వేళ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగేలా చేసుకోవాలి. సమస్యలను ఆకళింపు చేసుకుని, వాటి పరిష్కారానికి మార్గాలను సూచించి గట్టిగా వివరించే సమర్థమైన నేతలు ఎవరూ కాంగ్రెస్‌లో లేరు, వారసత్వ బలహీనతలనుంచీ, వంధిమాగధత్వం నుంచీ, కోటరీల ద్వారా రాజకీయాలు చేసే స్వార్థపర నేతలనుంచీ, ఒకర్నొకరు వెన్నుపొట్లు పొడుచుకునే సంస్కృతి నుంచీ, పైరవీ కారులనుంచీ, దళారులనుంచీ కాంగ్రెస్ తనను తాను వదుల్చుకోలేకపోతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ సమకాలీనత్వాన్ని కోల్పోతున్నది. పూర్తిగా తనను ప్రక్షాళనం చేసు కొని, కాయకల్ప చికిత్స జరిపించుకుని జనంలోకి వెళ్లగలిగే నేతల్ని,కార్యకర్తల్ని తయారు చేసుకున్నప్పుడే కాంగ్రెస్ జీవించగలదు. దీనిని గుర్తించడంలోనూ కాంగ్రెస్ సిద్ధంగా లేదు.ఎన్నికల్లో ఎక్కడకు వెళ్లినా రాహుల్, ప్రియాంకలనే నేతలుగా చూపుతున్నారు. వారే భావి ప్రధానులుగా చిత్రీకరిస్తున్నారు. తెలంగాణ,ఎపిల్లో రాహుల్ ప్రధాని అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. ఇది వారసత్వ భావజాలానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. దేశంలో ప్రజలు నిత్యం భయం, అభద్రతల మధ్య నలిగిపోయేలా మోడీ పరిపాలన ఉందంటూ చేస్తున్న వ్యాఖ్యలతో పరిస్థితితులు చక్కబడవని గుర్తించాలి. ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, మణిశంకర్ అయ్యర్ లాంటి పిల్లులను చంకన పెట్టుకుని ఊరేగితే ప్రజల్లో విశ్వాసం కల్పించలేరు. మతపరమైన విభజనను ఎదుర్కొన్న మన దేశం ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకుం టోంది. ఇక్కడి మెజార్టీ ప్రజలను తక్కువ చేసి చూసే పరిస్థితులనుంచి కాంగ్రెస్ బయటపడడం లేదు. కేవలం ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఎలాంటి బాధ్యతలేని ప్రకటనలనైనా చేస్తుంది. నిజానికి మోడీపై వ్యతిరేకత మరో రూపంలో ఉంది. ధరలు, నిరుద్యోగం, పెట్రో, గ్యాస్ ధరల పెంపు, జిఎస్టీ వాయింపులు, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం వంటివి ముఖ్యం. వీటిని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ తనవద్ద ఉన్న ప్రణాళికలను ప్రజలకు వివరించలేక పోతోంది. ఇంకా నగదు బదిలీలపైనే దృష్టి సారించింది. ఇది దివాళా పథకం తప్ప మరోటి కాదు. అలాగే ఫరూక్ లాంటి వారు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకోవాలి. ఈ క్రమంలో దేశానికి ఏంచేయబోతున్నారో చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో రెండు యుద్దాలు చేసి ఓడి పోయింది. పోటీ చేసిన ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి ఎన్నికలోనూ పార్టీ దెబ్బతింటూ వస్తోంది. ఈ విషయాలన్నీ గమనించి ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే ప్రజల్లో నమ్మకం వస్తుంది. అలాగే కాంగ్రెస్ నేతలతో పాటు, కూటమి నేతలు చేసే చిల్లర వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుని ఖండించాలి. రాముడిపైనా కొందరు నేతలు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇలాంటివి కూడా క్షమించరానివని గుర్తించాలి. అప్పుడే ప్రజలు కూడా కాంగ్రెస్‌ను నమ్ముతారు.

రాగల మూడు రోజుల్లో తేలికపాటి వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడిందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.

జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్‌దే

కామారెడ్డి,మే14:
పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ గెల్చుకుంటుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 11 ఎంపీ సీట్లను గెలుస్తుందని తెలిపారు. మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీంమ్ అని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ అని అన్నారు.

నిన్న తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పువ్వు గుర్తుకు ఓటెయ్యమని చెప్పడం నిదర్శనం అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కేసీఆర్ కూతురు కవితను జైలు నుంచి బెయిల్ పై బయటకు తీసుకురావడానికి కేసీఆర్ బీజేపీతో లోపాయి కారి ఒప్పందం కుదుర్చు కున్నాడని షబ్బీర్ అలీ ఆరోపించారు. నిన్నటి వరకు దేశంలో ప్రాంతీయ పార్టీల నాయకులు ప్రధానమంత్రి అవుతారని చెప్పిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని బీజేపీ పార్టీకి అమ్మిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని దుయ్యబట్టారు. ఐదు నెలలలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు.

వారణాసిలో మోడీ నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే.

మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు. ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. వారణాసితో తనకు ఉన్న అనుబంధం గురించి వివరిస్తూ వీడియోను దేశ ప్రజలతో పంచుకున్నారు. ఈ వీడియోలో మోదీ తొలిసారి వారణాసిని ఎప్పుడు సందర్శించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎలా ప్రారంభించారు. లాంటి వివరాలను పేర్కొన్నారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారణాసి రూపురేఖలు ఎలా మారాయన్న విషయాన్ని ఇందులో సవివరంగా వివరించారు. ఇక వీడియోతో పాటు నరేంద్ర మోదీ.. 'కాశీతో నా అనుబంధం అద్భుతమైంది. సమగ్రమైంది, సాటిలేనిది. ఈ భావాన్ని మాటల్లో వ్యక్తీకరించలేను' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకున్న ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపరిచారు. అందులో తన పెట్టుబడులు, స్థిర, చరాస్తులను డిక్లేర్ చేశారు.2014లో మోదీ డిక్లేర్ చేసిన ఆస్తులతో పోల్చుకుంటే 2019లో ఆస్తులు స్వల్పంగా పెరిగాయి. 2014లో తన ఆస్తి విలువ రూ1.66 కోట్లు ఉన్నట్టు ఆయన డిక్లేర్ చేశారు. 2019లో అది రూ.2.51 కోట్లకు పెరిగినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, తాజాగా ఆయన ప్రకటించిన ఆస్తుల వివరాల ప్రకారం, రూ.2.67 లక్షలు విలువచేసే నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. అదనంగా, రూ.9.12 లక్షలు విలువచేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ ఉన్నాయి. ఎన్ఎస్‌సీలో ఆయన పెట్టుబడి 2019లో 7.61 లక్షల నుంచి సుమారు రెండు లక్షలు పెరిగింది. దీనికితోడు, రూ.2.85 కోట్లు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఈఆబ) రూపంలో ఉన్నట్టు 2024 అఫిడవిట్ తెలిపింది. అయితే, ప్రధానికి ఎలాంటి భూములు కానీ, ఇల్లు, కారు, షేర్లు, మ్యూచుఫల్ పండ్స్‌లో పెట్టుబడులు కానీ లేవు. ఆయన చేతిలో రూ.52,920 నగదు మాత్రమే ఉంది. ప్రభుత్వ జీతం, బ్యాంకుల నుంచి వడ్డీలను తన ఆదాయ మార్గాలుగా మోదీ ప్రకటించారు. తన భార్య ఆదాయమార్గాలు తనకు తెలియవని ఆయన తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అలాగే, తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు కానీ, ప్రభుత్వ బకాయిలు కానీ లేవని ఆయన ప్రకటించారు. ఇకపోతే 1978లో దిల్లీ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్.. 1983లో గుజరాత్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇప్పటివరకు తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని తెలిపారు. ఏడో దశలో భాగంగా జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరగనుంది.

ఎన్నికలు ముగిశాక ఎంఐఎం రిగ్గింగ్

మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ బూత్ లో ఓటు వేసి బయటకు వచ్చాక, షర్ట్ మార్చుకుని వెళ్లి మరో ఓటు వేసి రావడం చూశామన్నారు. ది ప్రజాస్వామ్యం కాదా, 21వ శతాబ్దంలో లేమా అని మాధవీ లత ప్రశ్నించారు. దొంగ ఓట్లు వేస్తున్నారని, మీరు చెక్ చేయండని చార్మినార్ ప్రాంతంలో లేడీ కానిస్టేబుల్ ను తాను అడగగా.. తమకు ఎలాంటి సూచనలు లేవని, తమకు సంబంధం లేదని చెప్పడాన్ని తప్పుపట్టారు. బురఖా తీసి చెక్ చేయాలని కోరగా, ప్రిసైడింగ్ ఆఫీసర్ కు తమ సహాయం కావాలని అడిగితే మాత్రమే చెక్ చేస్తామన్నారు. లేకపోతే అక్కడ రిగ్గింగ్ జరిగినా, దొంగ ఓట్లు వేసినా, దుర్మార్గం జరిగినా చూస్తు కూర్చుంటామన్నట్లు పోలీసులు వ్యవహరించారని మాధవీ లత ఆరోపించారు. ఇన్ని రోజులు తాను చేసింది పాదయాత్ర కాదని, ఓట్లు డిలిట్ అయిన వారి వివరాలు తీసుకుని ఇంటింటికి పాదయాత్ర చేసి చూపిస్తానన్నారు. ప్రతి బూత్ లో 150 నుంచి 200 హిందువుల ఓట్లు తొలగించారని, ఈ అన్యాయాలను చూస్తూ సహించేది లేదన్నారు. చనిపోయారని చెబుతూ బతికున్న హిందువుల ఓట్లను తొలగించారని సంచలన ఆరోపణలు చేశారు.

దారుణమన్నారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ మీద ఇళ్లు ఉంటుందా, ఇక్కడ అందుకు భిన్నంగా ఉందని చెప్పారు. మొఘల్ పురాలో అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో 500 మంది కలిసి ర్యాలీ చేశారు. తన మీద ఇష్టం ఉన్నట్లు అరుస్తూ బండ బూతులు తిడుతూ దుర్మార్గంగా ప్రవర్తించినట్లు తెలిపారు. వెంటనే సీఆర్పీఎఫ్ సిబ్బంది స్పందించి తనను సేఫ్ గా కారులో తరలించారని చెప్పుకొచ్చారు. గో÷-డలెన్ జూబ్లీ స్కూల్లో ఓ మైనర్ ను పట్టుకోగా, మైనర్ అని రాస్తామన్నారు. ఈరోజు హాలిడే అని రేపు కేసు నమోదు చేస్తామని చెబుతున్నారని వాపోయారు. కొందరు

13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

మొదటిపేజీ తరువాయి..

ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు. రేషన్ షాపులను పటిష్టం చేసే ఆలోచన ఉందని, రేషన్ షాప్‌లో సన్న బియ్యంతో పాటు మరికొన్ని సరుకులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రేషన్ దుకాణాల్లో ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు పంపిణీ చేస్తామన్నారు. మీడియా చిట్ చాట్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలు, రాజకీయాలు ముగిశాయని రేపటినుండి పరిపాలన సంక్షేమం పైనే తన దృష్టి ఉంటుందని చెప్పారు. రైతులు, విద్యార్థులు,త్రాగు సాగు నీరు వీటిపైనే దృష్టి పెడతానన్నారు. రైతురుణ మాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చెప్పారు. రైతులను ఒకేసారి రుణవిముక్తులను చేస్తామని స్పష్టం చేశారు. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని .. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుని.. నిర్ణయం ఉంటుందన్నారు. అఖిల పక్షం పెడతామని రైతుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. మిల్లర్స్ అక్రమాలు చేస్తామంటే తాట తీస్తామని హెచ్చరించారు. మేము చెప్పిన పంటలకు మద్దతు ధర ఇస్తామని తెలిపారు. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని.. ఇది నిరంతరం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుకు రేషన్ కార్డుకు సంబంధం ఉండదన్నారు. కార్పోరేట్ విద్యలో ఫీజుల నియంత్రణపై దృష్టి పెడతామని.. అన్ని యువర్శిటీలకు వైస్ ఛాన్సలర్ వేస్తామని వెల్లడించారు. రైతు రుణమాఫీపై ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానన్నారు. ఎస్ఎల్‌బిసి మీటింగ్ పెట్టి.. రైతుల రుణాలకు సర్కార్ గ్యారంటీ ఇస్తుందని చెప్పారు. రైతులకు ఒకేసారి రుణ విముక్తి కల్పిస్తామన్నారు. సీఎం. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు రేవంత్. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామన్నారు. అఖిలపక్షం పెట్టి..రైతుల సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలు కానుండటంతో సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫాం పంపిణీపై సమీక్షిస్తానన్నారు.

ఎన్డీఏకు 400 సీట్లు పక్కా

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని తెలిపారు. నాలుగు విడతల్లోనే బీజేపీ మెజారిటీ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా కూడా దక్కుతుందో లేదో చూడాలని కే. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మండం లేదని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని లక్ష్మణ్ తెలిపారు. ఇకపోతే బీజేపీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయన్నార. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు నమ్మలేదన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే, హామీలు ఎలా అమలుచేస్తారని విమర్శించారు. హామీల అమలుకు ప్రతి ఏటా రూ. 2 లక్షల కోట్లు కావాలని వివరించారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందని ఘాటుగా స్పందించారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. గ్యారేజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. కాంగ్రెస్‌లో, బీఆర్ఎస్ విలీనం ఖాయమన్నారు. రెండు పార్టీలు బీజేపీ గెలుపును ఆపేందుకు యత్నించాయని ఆరోపించారు. కానీ తెలంగాణ ప్రజలు మోదీనామస్మరణ చేశారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం రేవంత్ సర్కారుకు ఆగస్ట్ సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. హామీలు అమలుచేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని తెలిపారు.

ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

మొదటిపేజీ తరువాయి..

తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ట అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయ

బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం
ఎంతగానో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి
– ఎంఎల్ఎ అభ్యర్థులు ఎంపిపి సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ ప్రజా జ్యోతి మే 14: 2024 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి శ్రమించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ఘట్‌కేసర్ ఎం పి పి ఎంఎల్ఏ గా పోటీ చేసిన అభ్యర్థులు ఎం పి పి ఫోరం అధ్యక్షులు ఏనుగు సుదర్శన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం నిర్విరామంగా పని చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లకు, రాష్ట్ర వ్యాప్తంగా 17 ఎంపీ స్థానాల పరిధిలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతగానో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి. ప్రజా క్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో బీజేపీ కుటుంబ సభ్యులు పడిన కష్టం, తపన నాతో పాటు పార్టీ పెద్దలందరికీ స్ఫూర్తిదాయకం అని ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

చేవెళ్లలో కొండ విజయం ఖాయం
– కొండ గెలుపు కోసం రాత్రనక పగలనక కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
– బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి

చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని చేవెళ్ల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ప్రజాశక్తి ప్రతినిధితో మాట్లాడుతూ... చేవెళ్లలో కొండ గెలుపు ఖాయం అన్నారు. గత నెల రోజులుగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా గ్రామాలలో మండలం కేంద్రాలలో ప్రచారం నిర్వహించి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యకర్తల సేవలు వెలకట్టలేనివని అన్నారు.దేశంలో మోడీ చేసిన అభివృద్ధి మరోసారి బిజెపి పార్టీని నిలబెడుతుందన్నారు. దేశంలో బిజెపి పార్టీ 400 ఎంపీ స్థానాలను గెలుపొంది చరిత్ర సృష్టిస్తుందన్నారు. బిజెపి పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారని గ్రామాలలో ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ గ్రామాలకు నిధులను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ అని చెప్పుకొని తమేఅభివృద్ధి చేశామని డప్పు కొట్టుకుంటున్నారని ప్రజలు గ్రహించారన్నారు. అందుకే గ్రామాలలో బిజెపికి ఓటింగ్ పెరిగిందన్నారు. గ్రామాలలో బిజెపి ప్రచారాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఎవరి నోట విన్న మోడీ ప్రధాని కావాలని అనుకుంటున్నారని తెలిపారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మళ్లీ గెలిచి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మోడీ చేవెళ్లలో కొండ విజయం ఖాయమన్నారు.

డ్యూరెక్స్ 'ఎక్సప్లోరర్స్ వాంటెడ్' కాంపైన్ ప్రారంభం

హైదరాబాద్, మే 14 (ప్రజా జ్యోతి) : ప్రపంచంపు నెం.1 డ్యూరెక్స్ ల్యూబ్స్ కంపెనీ వినూత్నంగా 'ఎక్సప్లోరర్స్ వాంటెడ్' కాంపైన్ ప్రారంభం ప్రారంభించిందని రెకిట్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ దక్షిణాసియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ కనిక కల్రా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆలోచనలను రేకెత్తించే సంభాషణలకు ప్రాధాన్యతనిచ్చి విలక్షణమైనది అందచేయడంలో డ్యూరెక్స్ ప్రసిద్ధి గాంచిందన్నారు. పరస్పరం ఒకరికొకరు అన్వేషించడానికి, వారి అభిరుచికి ఈ సరికొత్త కొత్త కాంపైన్ దోహద పడుతుందన్నారు. సన్నిహితత్వం కనుగొనడానికి ప్రాధాన్యతనిచ్చిన అంశంగా ఈ కాంపైన్ నిలిచిందన్నారు. ప్రభావశాలురు తమ వ్యక్తిగత అనుభవాలు సమీక్షలు భాగస్వామం చేయడంతో కాంపైన్ ముగుస్తుందన్నారు. ఎఫ్ సీబీ ఇండియా ఎన్ సీడీ అండ్ డిజైన్ హెడ్ అనుషీల సాహా మాట్లాడుతూ దృశ్యపరమైన కళ వినే అనుభవంతో కలిసినప్పుడు, అది గొప్పగా కథను చెప్పడానికి దారితీస్తుందన్నారు. అదే విధంగా తాము డ్యూరెక్స్ ల్యూబ్స్ కోసం 'ఎక్స్ ప్లోర్స్ వాంటెడ్' ఖచ్చితమైన భావనను రూపొందించామని చెప్పారు.

సిబిఎస్ఈ ఫలితల్లో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ
– అభినందించిన స్కూల్ చైర్పర్సన్ మణికొండ ప్రార్థన

హైదరాబాద్, మే 14 (ప్రజా జ్యోతి) : సీబీఎస్ఈ ఫలితాల్లో వరుసగా 10వ సం.లుగా వంద శాతం ఫలితాలను సాధించిన సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించింది. ఈ మేరకు మంగళవారం పాఠశాల వైస్ చైర్పర్సన్ మణికొండ ప్రార్థన మాట్లాడుతూ పరీక్షల సమయంలో నిరంతరంగా తాము అందించిన, ప్రణాళికాబద్ధమైన షెడ్యూల్‌లు, మార్గదర్శకత్వం, మద్దతుతో ఈ విజయం సాధ్యమైందన్నారు. అకడమిక్ ఎక్సలెన్స్ పట్ల అచంచలమైన నిబద్ధత, ఉపాధ్యాయుల అంకితభావం, పట్టుదలతో కలిసి ఈ అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆమె ప్రశంశించారు. 7 మంది విద్యార్థులు ఏ-1 గ్రేడ్ వడ్లాని అనన్య(97శాతం), సయ్యద్ ఫహీద్ జంగ్(96.5శాతం), చన్నా విశ్వేష్ రాజ్(95.7శాతం), నిధి జైన్(95.2శాతం), అద్వైత్ బాదామి(94.7శాతం), అన్ను శ్రీ సంజన(91.8శాతం), యశ్వంత్ కవిడిదేవి(91.7శాతం) స్కోర్ సాధించారని తెలిపారు. గరిష్ట విద్యార్థులు ఏ-2 గ్రేడ్‌లు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ పేర్కొన్నారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సలహాదారులుగా కరుణా గోపాల్

శేరిలింగంపల్లి,మే14(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ నాయకురాలు, ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షులు కరుణ గోపాల్ వర్తకవిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సలహాదారులుగా ఆహ్వానించారు.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), ఐఐఐటి ఢిల్లీ, ఐఐఐటి హైదరాబాద్, ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ (యూఎస్ఏ) వంటి విద్యా సంస్థల కన్సార్టియం ఆధ్వర్యంలో ఐఐటీ కాన్పూర్‌లోని సుస్థిర నగరాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి సలహాదారులుగా ఈ ఆహ్వానం అందింది. సెయిల్, అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ వంటి పరిశ్రమల నాయకులు,ఈజీవోవీ ఫౌండేషన్, డబ్ల్యుఆర్ఐ ఇండియా వంటి థింక్ ట్యాంక్‌లు ఉన్నాయి.కరుణ గోపాల్ ను 14 దేశాలు తమ స్మార్ట్ డెవలప్‌మెంట్ ప్రయత్నాలను మెరుగుపరుచుకునేందుకు ఆమెను ఆహ్వానించాయి.ఆమె భారత్‌లో '100 స్మార్ట్ సిటీస్ మిషన్' రూపకల్పన అయిన ఇండియా టెక్నాలజీ రోడ్‌మ్యాప్ 2047కి సహకరించారు. గతంలో ఆమె వరల్డ్ బ్యాంక్, డీఎఫ్ఐడీ (డిపార్ట్‌మెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, యూకే), యూఎస్ఏఐడీ (యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్), ఏడీబీ (ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్)లకు అర్బన్ ఎక్స్‌పర్ట్‌గా పనిచేశారు.

గురుకుల పాఠశాలలో వృధా నీరు రాకుండా చర్యలు
– మిషన్ భగీరథ సాంకేతిక లోపాలను సరిదిద్దుకోవాలి
– అదనపు నీటిని వన్యప్రాణుల కోసం కేటాయించేందుకు ప్రణాళిక
– షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
– కమ్మదనం గురుకుల పాఠశాలతో పాటు మిషన్ భగీరథ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే

షాద్ నగర్, మే 14(ప్రజాజ్యోతి): మిషన్ భగీరథ వృధా నీటితో పాటు వర్షాలు పడ్డ సమయంలో వస్తున్న ప్రవాహంతో కమ్మదనం గురుకుల పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలా జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తదితర విద్యార్థులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించారు. మంగళవారం స్థానిక కమ్మదనం గురుకుల పాఠశాలను అలాగే భగీరథ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. మిషన్ భగీరథకు సరఫరా అవుతున్న నీటి విషయంలో సాంకేతిక లోపాలతో నీరు వృధాగా పాఠశాలల్లోకి వస్తుందని ఆ సమయంలో సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నీరంతా గురుకుల పాఠశాలలోకి ప్రవేశిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తెలిపారు. అయితే అదే సమయంలో వర్షాలు పడ్డప్పుడు కూడా నీరు పాఠశాలల్లోకి చేరుతుండడంతో పాఠశాల క్రీడా ప్రాంగణంతో పాటు విద్యార్థుల తరగతి గదులలోకి కూడా నీరు చేరుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ వృధా నీరు రాకుండా తమ గురుకుల పాఠశాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను ప్రిన్సిపాల్ విద్యాలత వేడుకున్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలు చూద్దాం

గురుకుల పాఠశాలలో వర్షం నీటితో పాటు మిషన్ భగీరథ నీటి సమస్య పాఠశాల విద్యార్థులకు అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయమై ఎమ్మెల్యే శంకర్ మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప తదితర అధికారులతో సంఘటన స్థలంలో పిలిచి మాట్లాడారు. ఈ సమస్యను అధిగమించాలని గురుకుల పాఠశాలకు వస్తున్న వృధా నీరు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల లోతట్టుగా ఉండటం వల్ల వర్షం నీరు వస్తుందని దీనిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణులకు ఈ వృధా నీరు అవసరమయ్యేలా తాగడానికి ఈ నీరు జంతువులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నీరు పాఠశాలకు రాకుండా ఇతర స్థలానికి మళ్ళించి అక్కడ ఒక నాలుగు ఎకరాల వరకు స్థలం చూసి ఆ నీటిని అందులో మళ్లించాలని అధికారులకు చెప్పారు. అయితే ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతానని ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మదనం గురుకుల హెచ్ఎం విద్యాలత, మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాబర్ అలీ ఖాన్, కమ్మదనం ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్య గౌడ్, దేవగిరి నవీన్, లింగారెడ్డిగూడెం అశోక్, చందు, రాజు, రాఘవేందర్, శ్రీశైలం, యాదయ్య తదితరులు ఉన్నారు.

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం
సునీత మహేందర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయం
– కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారందరికీ పాదాభివందనాలు
– ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్

కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి లక్ష కోట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కష్టపడి పనిచేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ పాదాభివందనాలు తెలిపారు. గత నెల రోజులుగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, రాత్రనకా, పగలనకా అభ్యర్థి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషిచేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరోమారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సోమవారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కోసం పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
– కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) : ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారందరికీ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అనంతరం బాలానగర్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడ్డ పార్టీ అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతిఒక్కరికి కృతజ్ఞత, అభినందనలు తెలిపారు. అన్ని సర్వేలు, రిపోర్టులు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతొ గెలవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, నియోజకవర్గం సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు , గాలి బాలాజీ, రఘు, సాదు ప్రతాప్ రెడ్డి, బషీర్ భాయ్ ,టోచర్, గోపాల్ చౌదరి పిడికిడి, మోహన్ రెడ్డి, బాకీ భాయ్ , రాజేందర్ డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, మధు, కృష్ణ రాజపుట్, కె. రమేష్, ప్రవీణ్,మహిళా నాయకురాలు పుష్పారెడ్డి, రమాదేవి, రేష్మా, జ్యోతి, రజిత ,కృష్ణవేణి, జోజమ్మ, భరతమ్మ, రాధా, మారుతి, విజయలక్ష్మి, రేణుక, స్వరూప, బండి సుధా పాల్గొన్నారు.

సేవకుల జ్ఞానానంద్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి

రాజాపూర్ మే 14 (ప్రజాజ్యోతి):- మార్చి 17వ తేదీన చైనాలో మృతి చెందిన రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్ భౌతిక కాయం మల్లేపల్లి గ్రామానికి చేరు కోవడంతో... కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల సమాచారం తెలుసుకున్న డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, కుచ్చర్కల్ ఆనంద్ గౌడ్, గుమ్మడవెల్లి అచ్చయ్య, వనపర్తి సత్తయ్య తదితరులు మంగళవారం భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవకుల జ్ఞానానంద్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు.

"జెసిబి డ్రైవర్‌కి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) : భాజా గూడ హిల్ లోని జూబ్లీ రెడీమిక్స్ కంపెనీ జెసిబి ఓనర్ నారాయణ రెడ్డి దగ్గర, షబ్బీర్ అనే కార్మికుడు డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తూ ఉండేవాడు. ఓనర్ నారాయణ రెడ్డి కావాలని జెసిబి డ్రైవర్ గ పనిచేస్తున్న షబ్బీర్ ని తీసివేయడం జరిగింది. షబ్బీర్ కు జనవరి, ఫిబ్రవరి, రెండు నెలల వేత్తనం 40/-వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని బెదిరించి పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ ఎండి షబ్బీర్ కు జరిగిన అన్యాయాన్ని వివరించాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన జెసిబి ఓనర్ నారాయణ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ ఎండి షబ్బీర్ కి మొత్తం 40/-వేల రూపాయలను ఉంచాడు. డ్రైవర్ ఎండి షబ్బీర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కడ్తాల్ మండల బిఆర్ఎస్ నాయకులు
25 వేల రూపాయల ఆర్థిక సాయం

(ప్రజాజ్యోతి మే14/ తలకొండపల్లి) రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని స్థానిక వార్డులో మంగళవారం కోశిక మల్లేష్ భార్య కోషిక అండాలు ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ను తగిలి మృతి చెందారు. అదేవిధంగా తిరుపతి యాదమ్మ వివిధ కారణాలతో చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్పిటిసి మృతుల కుటుంబాలను పరామర్శించారు అదేవిధంగా కోషిక మల్లేష్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి 5000 రూపాయలు మరియు పద్మమ్మ కుటుంబానికి 5000 రూపాయలు అందించారు అదేవిధంగా ఇద్దరు కుటుంబాలకు కడ్తాల్ మరియు ఆమనగల్లుమండల ల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పదివేల రూపాయలు అందించడం జరిగింది. కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్లం రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మృతుల కుటుంబాలకి మానో ధైర్యాన్ని కల్పించి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, ఎర్రోళ్ల రాఘవేందర్,చెన్నకేశవులు శ్రీరాములు దేవేందర్ యాదయ్య చంద్రశేఖర్,జల్కం నాగార్జున మూడ రవి తదితరులు ఉన్నారు.

మల్కాజిగిరిలో 'బీజేపీ' గెలుపు ఖాయం
– కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మౌలాలి, మే 14,(ప్రజాజ్యోతి):మల్కాజిగిరిలో భారీ మెజారిటీతో బీజేపీ గెలుపు ఖాయ మని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ పాలనలోనే దేశ రక్షణ, అభివృద్ధి సాధ్య మని ప్రజలు భావించి, సోమవారం జరిగిన ఎన్నికల్లో బీజేపీకి మద్దతు పలికారన్నారు.ఒక నిశబ్ద విప్లవంలా 'కమలం గుర్తు' పై ఓటు వేసి బీజేపీని ఆదరించా రని తెలిపారు. ఆ ఫలితం జూన్ 4 న వెల్లడవుతుం దన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ తో పాటు తెలంగాణలో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విజయమే లక్ష్యంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆహోరాత్రు లు చాలా కష్టపడి పని చేశారని ఆమె కితాబి చ్చారు. నాయకులు, కార్యకర్తల అందరి కృషి ఫలితంగా మల్కాజిగిరి లో బీజేపీ విజయదుంధ బీ మోగించబోతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. 'ఈటల' గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో శ్రమించిన బీజేపీ శ్రేణుల కీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్ర మోదీ పదేళ్ళ పాలనను స్వాగ తించి, 'కమలం గుర్తు' పై ఓటు వేసి,బీజేపీని ఆశీ ర్వదించిన ఓటర్లు అంద రికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు.

తులసి ఆకులు తీసుకోవడం వల్ల

ఎన్నో ప్రయోజనాలు

చలికాలంలో సీజనల్ వ్యాధులు రావడం కామన్ అందుకే కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల వాటి నుంచి బయట పడవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది.అలాగే తులసి, పుదీనా, అల్లం వాటిని కూడా తీసుకుంటూ ఉండాలి..

ఈరోజు మనం చలికాలంలో తులసిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. తులసి ఆకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ ,యాంటీ ఫంగల్ మొదలైన లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పలు శారీరక సమస్యల నుంచి బయటపడేస్తుంది. తులసి ఆకులు గుండెల్లో మంట అజీర్ణం లాంటి ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తాయి.. ఇంకా ఎన్నో సమస్యల నుంచి విముక్తి కలిగేలా చేస్తుంది.. అలాగే రోజూ నాలుగు ఆకులను తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు నయం అవుతాయి.. అలాగే రక్తపోటును కంట్రోల్ చేస్తాయి. గుండెపోటు లాంటి సమస్యలను తగ్గిస్తుంది. నోటి దుర్వాసన సమస్యలతో ఇబ్బంది

పడుతున్న వారు తులసి ఆకులను నిత్యం నమిలి తీసుకోవాలి. ఇలా చేస్తే అందులో ఉండే గుణాలు నోట్లోని బ్యాక్టీరియాని చంపి నోటి దుర్వాసన తగ్గిస్తాయి. తులసి ఆకులను ఖాళీ కడుపుతో తీసుకోవడం వలన కడుపు సమస్యలు ఉండవు. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది.. చర్మ సమస్యలను, జుట్టు సమస్యలను కూడా తగ్గిస్తుంది.. తులసి ఔషాదాల నిలయం.. ఒక్కటని కాదు ఎన్నో రోగాలకు చెక్ పెడుతుంది..రోజూ నాలుగు ఆకులు తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించే ముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

చలికాలంలో బరువు పెరుగుతున్నారా?

చలికాలంలో ఎన్నో వ్యాధులు రావడం మాత్రమే కాదు.. బరువు కూడా పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు.. చలికాలంలో శరీరం సహజంగా అధిక క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్నటువంటి ఆహారాలను కోరుకుంటుంది.. దాంతో పాటుగా ఎండ తీవ్రత కూడా తక్కువగా ఉండడం వలన మానసిక స్థితిని ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్ సీజనల్ ఎఫెక్టివ్ డిసార్డర్ అనే పరిస్థితికి దారితీస్తుంది.. అందుకే ఎక్కువగా మనం అలాంటి ఫుడ్ కోసం వెతుకుతాము.. అధిక క్యాలరీలు ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు కూడా పెరిగిపోతారు.. బరువును కంట్రోల్ చేసే కొన్ని టిప్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

వాకింగ్ లేదా జాగింగ్ లాంటి వ్యాయామాలు చేయాలి. ఈ చర్యలు జీవితంలో భాగమై ఉండాలి. యోగ చేయాలనుకుంటే బయటకు వెళ్ళడానికి వీలు లేకపోతే.. ఇంట్లోనే ఉండి యోగ వంటివి చేస్తుండాలి.. తినే సమయంలో తిండి పై దృష్టి పెట్టడం చాలా మంచిదని చెబుతున్నారు వైద్యులు. మొబైల్ ఫోన్స్ , టీవీ చూస్తూ తినడం వలన ఎక్కువగా తినడానికి ఆస్కారం ఉంటుంది. అందువలన తినే సమయంలో ఆహారం విషయంలో శ్రద్ధ వహించాలి.. అందులోనూ షుగర్ , కొవ్వు ఎక్కువ మోతాదు కలిగిన పదార్థాలు, డీప్ ఫ్రై వంటి ఆహారాలను పక్కకు పెట్టి.. తాజా కూరగాయలు, పండ్లు, తక్కువ కొలెస్ట్రాల్ కలిగి నటువంటి పదార్థాలను తీసుకోవడం ఉత్తమం.. కొలెస్ట్రాల్ కంట్రోల్లో ఉంటుంది.. నీళ్లను ఎక్కువగా తాగాలి..చల్లని వాతావరణంలో హైడ్రేటెడ్ గా ఉండటానికి హెర్బల్ టీ లేదా వెచ్చని నిమ్మకాయ నీరు వంటి వెచ్చని పానీయాలను ఎంచుకోండి. సరైన ఆర్ద్రీకరణ జీర్ణక్రియలో సహాయపడుతుంది.. ప్రశాంతంగా నిద్ర పోవాలి.. రాత్రి 9 గంటల ప్రాంతంలో పడుకునే విధంగా టైమును కేటాయించుకోవాలి. ఆ సమయంలో పడుకుంటే తగినంత నిద్రతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటుంది.. ఒత్తిడి లేకుండా ఉంటే బరువు కూడా పెరగరని నిపుణులు చెబుతున్నారు.. సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

పాలల్లో పంచదారకు బదులు తేనెతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది.. శరీరానికి కాలసిన పోషకాలను అందిస్తుంది.. చలికాలంలో పాలను తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచడంతోపాటు ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొంతమంది బాదం, ఖర్జూరం వేడి పాలతో కలిపి తింటుంటారు. మరికొందరు చిటికెడు పసుపు లేదా దాల్చిన చెక్క పొడిని పాలల్లో కలుపుకుని తాగుతారు. పాలల్లో పంచదారకు బదులు తేనెను వేసుకొని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పాలల్లో తేనెను వేసుకొని తాగడం వల్ల రుచి పెరగడం మాత్రమే కాదు.. మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు..తేనె కలిపిన పాలలో ప్రోటీన్, జింక్, విటమిన్ డి, విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పాలల్లో కాల్షియం, విటమిన్ డి బలమైన ఎముకలను నిర్మించడంలో దోహదపడుతుంది.. ఈ రెండింటిలో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు ఉంటాయి. ఇది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. చలికాలంలో జీర్ణకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే పాలల్లో తేనె కలుపుకుని తాగాలి. పాలల్లో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి తేనెలోని సూక్ష్మజీవులతో కలిసి జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తాయి.. దాంతో గ్యాస్ సమస్యలు తగ్గిపోవడం మాత్రమే కాదు, గుండె జబ్బులను తగ్గిస్తుంది.. గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.. అలాగే ఈ కాలంలో జలుబు, దగ్గు, ఆస్తమా వంటి సమస్యలతో బాధపడేవారి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే తేనెతో పాలు కలుపుకుని తాగాలి.. ఈ పానీయంలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ పదార్థాలు ఉంటాయి.. ఈరెండింటిని కలిపి రోజు తాగితే శరీరానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు..

యూకేలో ఇన్ఫ్లుయెంజా "నోరోవైరస్" కేసులు

యూకేలో ఇటీవల కాలంలో నోరోవైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం ఆ దేశాన్ని కలవరపరుస్తోంది. బీబీసీ ప్రకారం ఈ నెల ప్రారంభం వరకు దాదాపుగా 1500 మందికి ఈ వైరస్ ఉన్నట్లు నిర్ధారించబడింది.



గతేడాదడి ఇదే సమయంలో నమోదైన కేసులతో పోలిస్తే ప్రస్తుతం 60 శాతం అధిక కేసులు నమోదవుతున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. సాధారణంగా వీటిని " శీతాకాలపు వాంతుల క్రిమి" అని పిలుస్తారు. ఇది డయేరియాకు కారణమవుతుంది. క్రిస్మస్ ముందు నోరోవైరస్, ఇతర సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య గురించి ఆరోగ్య నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

నోరోవైరస్ అంటే ఏమిటి..?

నోరోవైరస్ అనేది అంటు వ్యాధి, ఇది వికారం, వాంతులు, విరేచనాలకు కారణమవుతుంది. ఇది ఎక్కువగా కడుపు, జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. 'స్టమక్ ఫ్లూ' లక్షణాల మాదిరిగానే ఉంటాయి. వైరస్‌తో బాధపడుతున్న వ్యక్తిని కలుసుకుంటే వేరే వారికి కూడా ఈ నోరోవైరస్ సులభంగా వ్యాప్తి చెందుతుంది. నోరోవైరస్‌కి వ్యాక్సిన్ లేదు.

ఇది కడుపు, పేగుల వాపుకు కారణమవుతుంది. దీనిని అక్యూట్ గ్యాస్ట్రోఎంటెరిటిస్ అంటారు. వైరస్ సోకిన 12 నుంచి 48 గంటల తర్వాత లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయి. చాలా మంది ప్రజలు ఒకటి నుంచి మూడు రోజుల్లో ఈ వైరస్ బారి నుంచి కోలుకుంటారు. ఈ వైరస్‌కి ప్రత్యేకమైన మందులు లేవు. డీహైడ్రేషన్ నివారించడానికి ఎక్కువగా ఫ్లూయిడ్స్ తీసుకోవడంతో పాటు లక్షణాలను అనుసరించి చికిత్స చేస్తుంటారు. వ్యక్తుల మలంలో కనీసం రెండు వారాల పాటు వైరస్ ఉంటుందని, చేతులను సబ్బులో శుభ్రంగా కడుక్కోవాలని వైద్యులు చెబుతున్నారు.

ఆదివారం రోజు ఆలస్యంగా నిద్ర లేస్తున్నారా..?

వీకెండ్ అంటే చాలామందికి ఎక్కడ లేని బద్ధకం వస్తుంది.. సూర్యోదయం అయినా కూడా నిద్ర లేవకుండా కొంతకంగా అలాగే పడుకొని ఉంటారు. వారం అంతా ఉరుకుల పరుగులు తీస్తూ కంటి నిండా నిద్ర లేనివారు ఆదివారం ఎంచక్కా గురక పెట్టి మరి పదింటి వరకు పడుకొని నిద్రపోతూ ఉంటారు..కొందరు అసలు నిద్రలేవరు.. ఇక హాస్టల్ లో ఉండేవారు సాయంత్రం వరకు పడుకుంటారు.. అలా పడుకోవడం మంచిదికానీ వైద్యులు చెబుతున్నారు... ఏం జరుగుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..

వారాంతాల్లో 90 నిమిషాలు ఎక్కువ సమయం నిద్రపోతే కడుపులో గట్ బ్యాక్టీరియా డెవలప్ అవుతుందట.. దీనివల్ల హార్ట్ ఎటాక్, స్ట్రోక్, ఒబెసిటి వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణం అవుతుందట. ఎక్కువ సమయం పాటు పడుకోవడం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం వల్ల రోజూవారి భోజన సమయాలు డిస్టర్బ్ అవుతాయి. ఈ డైట్ మెస్ శరీరంలో ఇన్ ఫ్లమేషన్ కు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు.. ఉదయం ఎక్కువ సమయం పాటు నిద్రపోయే వారు తినే ఆహారం అంత హెల్దీగా ఉండదని, చక్కెర కలిగిన పానీయాలు ఎక్కువగానూ, పండ్లు, గింజలు తక్కువ గానూ తింటారని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.. ఇలా చెయ్యడం వల్ల ఎన్నో సమస్యలు వస్తాయని చెబుతున్నారు.. బాడీ క్లాక్‌లో అంతరాయం వల్ల బరువు పెరగడం, గుండె సమస్యలు రావడం, మధుమేహం బారిన పడడం వంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయట. అలాగే కొన్ని రకాల మైక్రోబ్స్ వల్ల గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. జీర్ణవ్యవస్థలో దాదాపు 17 రకాల బ్యాక్టీరియా జాతులను గుర్తించారట.. బరువు కూడా భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయట.. ఇంకా కొన్నిసార్లు ప్రాణాలు కూడా పోవచ్చునని చెబుతున్నారు.. సో బీర్ కేర్ ఫుల్ మిత్రమా..

స్ట్రాంగ్ రూమ్ లలో ఈవిఎమ్‌ల భద్రత

* పోలీస్ నిఘాలో బివిఆర్ ఐటీ
* 4 శాతం పెరిగిన ఓటింగ్
* జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : సాధారణ ఎన్నికలు 2024 సోమవారం జరిగిన మెదక్ పార్లమెంట్ లో ఉన్న 7 సెగ్మెంట్ల ఈవియం లను పటిష్ట భద్రత మధ్య భద్రపరచి నట్టు కలెక్టర్ రాహుల్ రాజ్ వివరించారు.మంగళవారం నర్సాపూర్ బివి ఆర్ఐటి కళాశాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరచుట, సీల్ వేయడంలో భాగంగా సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి, సమక్షంలో సంబంధిత నియోజకవర్గాల ఏఆర్వోలు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందన్నారు.దీనితో పాటు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం నకు కుడా సీల్ వేయడం జరిగిందని, ఎన్నికల కు సంబంధించిన పేపర్ మెటీరియల్ కు చెందిన స్క్రూటినీ రిపోర్ట్ లు, స్టాట్యూటరీ రిపోర్ట్ లు ఎన్నికల పరిశీలకుల సమక్షం లో సీల్ వేశామని అన్నారు. మంగళవారం ఎలక్షన్ పేపర్ స్ట్రాంగ్ రూం ను ఓపెన్ చేసి అబ్జార్వర్ అభ్యర్థుల తరపున వచ్చిన ప్రజా ప్రతినిధుల సమక్షం లో స్క్రూటినీ చేయడం జరిగిందని మెదక్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధి లోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ లలో అతి ఎక్కువ అతి తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాలు, ఈ వి ఎం లు, రీప్లేస్మెంట్ జరిగిన బూత్ లు వంటి వాటిని స్క్రూటిని చేసి పరిశీలించడం జరిగిందని, అన్ని అంశాలు కూడా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా, విజయవంతం గా జరిగాయని నిర్ధారణకు రావడం జరిగిందని, అన్ని గణాంకాలు సరిపోవడం తో ఎక్కడ కూడా రీ-పోలింగ్ కు అవకాశం లేదని మెదక్ పార్లమెంట్ పరిధి లో ఎలాంటి రీ-పోలింగ్ కు అవకాశం లేకుండా ఎన్నికలు పూర్తి చేయడం జరిగిందని, పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి లో మొత్తం .75.09 % పోలింగ్ నమోదు కావడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నమోదైన శాతం కూడా వెల్లడించడం జరిగిందని చెప్పారు. సీసీ టీవీకెమరాల మధ్య ,కేంద్ర ప్రభుత్వ సాయుధ దళాల పహారాలో భద్రపరుస్తున్నామన్నారు. గజ్వేల్, దుబ్బాక మెదక్,నర్సాపూర్,సిద్దిపేట నియోజకవర్గాల ఈ వి యం లను బీవీఆర్ ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో, సంగారెడ్డి , పటాన్చెరు నియోజకవర్గాల ఈ వి యం లను ప్రభుత్వ గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో భద్రపరిచామని అన్నారు. మెదక్ పార్లమెంటు నియోజక వర్గ పరిదిలో అత్యధికంగా నర్సాపూర్ నియోజకవర్గం లో 84.25 శాతం నమోదు కాగా అత్యల్పంగా పటాన్చెరు నియోజకవర్గం లో 63.01 శాతం గా నమోదు అయిందన్నారు.గత 2019 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కంటే ఇప్పుడు 2024 లో దాదాపు 4 శాతం పైగా ఓటింగ్ పెరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట అదరపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా ఎస్పీ బాల స్వామి,అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,నియోజకవర్గాల ఏఆర్వోలు , డీఎస్పీలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ ఈ లో సాన్ మరియ విద్యార్థికి జిల్లా ప్రథమ స్థానం

జనగామ మే14 (ప్రజా జ్యోతి): జనగామ జిల్లాలోని సాన్ మరియ సినియర్ సెకండరీ -పాఠశాల సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితల్లో జిల్లా ప్రథమ. ర్యాంకు ఎల్. రాఘవర్షిణీ ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణిత సాధించారు. పాఠశాల రెండవ ర్యాంకు ఎమ్. సాత్విక మూడవ ర్యాంకు ఎమ్. ఐశ్చర్య ఉత్తిర్ణత సాంధించారు. ఈ ఫలితాల్లో ఉత్తిర్ణత సాధించిన విద్యార్థి ,విద్యార్తులను పాఠశాల డైరెక్టర్ తుమ్మ జగన్ మోహన్ రెడ్డి - నీరజ పాఠశాల ప్రిన్సిపాల్ . ఆంథోని మరియు మేనేజర్ బి.మధు మరియు కో- ఆడినేటర్లు పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ విజయానికి సహచరించిన తల్లీ దండ్రులకు అభినందనలు తేలియ చేశారు.

నివాళులర్పించిన జడ్పిటిసి

చిట్యాల(ప్రజా జ్యోతి)మే 14, మండలంలోని చైన్పాక గ్రామానికి చెందిన రేణిగుంట్ల సదానందం అనారోగ్యంతో మృతి చెందగా జడ్పిటిసి గొర్రె సాగర్ తమ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట పిఎసిఎస్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, పుట్టపాక మహేందర పల్లె శశిధర్ రెడ్డి తదితరులు వున్నారు.

ధర్మవీర్ శ్యాం బాజీ 367 వేడుకలు

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్ట్ మే 14(ప్రజాజ్యోతి):మానుకోట జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ధర్మవీర్ శాంబాజీ మహారాజ్ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంలో ధర్మజాగరణ మండల ప్రముక్ రానా శంకర్ గారు మాట్లాడుతూ తన తండ్రి చత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడిచిన మహా యోధుడు ధర్మ వీర్ బీరుదాంకితుడు శాంబాజీ మహారాజ్ అని తను మొదలు ఉన్న చేతిలో ఎన్నో చిత్రహింసలకు గురైనప్పటికీ తన స్వధర్మాన్ని వీడకుండా ఎంతోమంది హిందూ యోధులకు స్ఫూర్తిని ఇచ్చాడు అని అలాంటి మహా వ్యక్తి అడుగుజాడల్లో యువత నడవాలని అలాంటి గొప్ప వీరుడి జయంతి వేడుకలు నిర్వహించడం మాకు చాలా గర్వకారణమని తెలిపారు ఈ కార్యక్రమంలో సుశ్రుత ఫౌండేషన్ అధినేత చౌకీదార్ రవీందర్ నాయక్ మరియు వివిధ క్షేత్రాల సభ్యులు ప్రేమ్ సాగర్ , మై సా రోహిత్ ,రవి కుమార్ యాదవ్, నల్ల కిరణ్ కుమార్ గుప్తా, బొడ్డు పెళ్లి ప్రవీణ్ ,గౌతమ్ కుమార్, అనిల్ , పెద్ది సురేష్ , కుంట రజిత తదితరులు పాల్గొన్నారు

జుంటుపల్లి దేవాలయంలో హుండీ చోరీ

యాలాల్ మే 14 ప్రజా జ్యోతి: ఎంతో నిష్టగా పూజించే దేవుని సన్నిధి దేవాలయాన్ని కూడా దుర్మార్గులు వదలకుండా హుండీ చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారాముల దేవాలయంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఆలస్యంగా మంగళవారం ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. దేవాలయ అధికారుల నిఘ వైఫల్యం, నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో వరుస చోరీలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవాలయ నిర్వాహకులు చోరీ సంఘటనపై యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మెదక్‌లో గెలుపు మనదే

* మెతుకు సిమకు పునర్వైభవం
* ప్రజలంతా కాంగ్రెస్ ను ఆదరించారు
* నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేశారు
* రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
* సిఎంను కలిసిన అభ్యర్థి నీలం మధు



ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షిని పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కలిశారు.మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం ఖాయమని మెదక్ పార్లమెంట్లో మనమే గెలుస్తున్నామని ఎంపీ అభ్యర్థి నీలం మధుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముగిసిన సందర్భంగా మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి గారిని కలిసిన నీలం మధు పోలింగ్ సరళిని వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ లో నీలం మధు గెలుపు ఖరారయిందన్నారు. ప్రజలంతా మహానేత స్వర్గీయ ఇందిరాగాంధీని గుర్తు చేసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వివరించారు. మెదక్ లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు ముఖ్య నేతలు కార్యకర్తలు కష్టపడి పనిచేశారని తెలిపారు. కార్యకర్తలు అందరి శ్రమతో మెదక్ లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో సహకరించిన కాంగ్రెస్ శ్రేణులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పాలనను స్వాగతించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన మెదక్ పార్లమెంటు ఓటర్లందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.దీపా దాస్ మున్షి మాట్లాడుతూ మెదక్ పార్లమెంటుతో పాటు తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందనీ దీమా వ్యక్తం చేశారు.

పడకేసిన పారిశుధ్యం

-మండల కేంద్రంలోనే పరిశుభ్రతలో నిర్లక్ష్యం.

నవాబుపేట్ మే 14 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల కేంద్రంలో మురికి నీరు ప్రవహిస్తున్న మోరీలో చెత్త చెదారం కూల్ డ్రింక్ మరియు అనేక రకమైన బాటిల్స్ తో పేరుకుపోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. 15 రోజులకు ఒకసారి శుభ్రపరచవలసిన మోరీలను చెత్తచెదారముతో నిండిన ఈ మురుగు కాలువను ఎందుకు పరిశుభ్రపరచడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండి గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయవలసింది పోయి ఈ మోరి చాలా రోజులుగా ఇలాగే ఉన్న ఎందుకు దీనిపై చర్య తీసుకోవడం లేదని పరిశుభ్రపరచడంలో ఎందుకు విఫలమైతున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఈ మురుగు కాలువ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి కాలువ. ఈ కాలువ పక్కన నుంచి అనేకులు పోతూ ఉంటారు వస్తూ ఉంటారు ఈ స్థలం దగ్గరికి వచ్చినప్పుడు మురుగు వాసన వస్తుందని తెలిపారు. ఇలాగే చెత్త చెదారముతో నిండి ఉంటే విపరీతమైన దోమలు పెరిగి అనారోగ్య సమస్యలకు కారణమవుతాదని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల అనేకులు ఆసుపత్రి పాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు చౌరస్తా దగ్గర ఉన్న ఈ కాలువను రాకపోకల యందు కూడా గమనించవచ్చు అయినా కానీ అధికారులు స్పందించడం లేదు ఈ కాలువను పరిశుభ్రపరచడం లేదు. ఇలాగే మురుగు నీరు ఒకే స్థలంలో నుండి అనేక రకమైన బాటిల్స్ తో మమేకమైతే అనేకమైనటువంటి సమస్యలు ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా దోమలు ఎక్కువ అయ్యే పరి స్థితి ఉందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఈ మురుగు కాలువను పరిశుభ్రపరచి గ్రామంలో ఆరోగ్య సమస్యలు రాకుండా దోమల బెడద ఎక్కువగా తలెత్తకుండా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మొరి నిర్మించినప్పుడు కాంట్రాక్టర్ దీనిపైన పూర్తి పైకప్పు వేసే విధంగా అధికారులు చేపించవలసింది పోయి ఆ కొంత స్థలం విడిచిపెట్టడం వల్ల అనేకులకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులంటున్నారు. ఎవరైనా చీకటి సమయంలో అనుకోకుండా వస్తే ఈ మురుగు కాలువ రోడ్డు పక్కనే ఉన్నందున దాంట్లో పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ మోరిపై పూర్తి పైకప్పు భాగాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు.

యజమాని తప్పిదంతో బాలుడిపై దాడి చేసిన కుక్క

-ముఖంపై శరీర భాగాలలో తీవ్రంగా గాయపరిచిన వైనం
-పెంపుడు కుక్కను కాస్త వీధి కుక్కగా మార్చిన నిర్వాహకులు!
-తల్లిదండ్రుల కడుపు కోతతో తల్లడిల్లిన కుటుంబం
-పోలీస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

తాండూర్ మే 14 ప్రజా జ్యోతి: పెంపుడు కుక్క యజమాని నిర్లక్ష్య ధోరణితో ఓ పసి బాలుడిపై దాడి చేసిన ఘటన మంగళవారం రోజు చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా మదనపూర్ మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన నీలం మధు లావణ్య దంపతులిద్దరూ తాండూరు పట్టణం బసవేశ్వర నగర్ లోని మారుతి పాలిషింగ్ స్టోన్ లో పనిచేస్తున్నట్లు చెప్పారు. రోజు మాదిరిగానే పని చేసే నీలం మధు పాలిషింగ్ యూనిట్ లో గల ఓ గదిలో నివాసం ఉంటున్నారు. దీంతో దాహం వేసిన నీళ్ల మధు తన భార్య లావణ్య కు తాగేందుకు నీళ్లు తీసుకురావాలని చెప్పడంతో బాలుడిని నేలపై పడుకోబెట్టి నీళ్లు తీసుకొని భర్తకు ఇవ్వగా అప్పటికే ఇంట్లోకి చొరబడిన ఆ కుక్క బాలుడి ముఖంపై శరీర భాగాలపై విచక్ష రహితంగా గాయపరచడంతో గమనించిన తల్లి దండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. కుక్క దాడిలో గాయపడిన బాలుడు అప్పటికే మృతి చెందినట్లు అక్కడి రైతులు చెప్పారు. బాలుడి తండ్రి నీలమ్మతో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఇదిలా ఉండగా బోలుడు పై కుక్క దాడి చేసిన సమయంలో పాలిషింగ్ యూనిట్ యజమానికి చెందిన పెంపుడు కుక్కనే బాలుడి పై దాడి చేసి గాయపరిచిందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను పాలిషింగ్ యూనిట్ నిర్వాహకులు అది పెంపుడు కుక్క కాదు వీధి కుక్క అంటూ కుక్క దాడిలో గాయపడి మృతి చెందిన బాలుడి కుటుంబానికి కొంతమేరకు డబ్బు కట్టబెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. కోపద్రిక్తుడైన బాలుడి తండ్రి నీలం మధు ఒక్కడే ఉన్న కుక్కను కొట్టి చంపినట్లు తెలిసింది.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

సంగెం, మే 14,(ప్రజా జ్యోతి): రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చింతలపల్లి రైల్వే గేట్ సమీపంలో మంగళవారం జరిగింది. పూర్తి వివరాలకు వెళితే కుంటపల్లి గ్రామానికి చెందిన కలకొండ మహేందర్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తల, మొండెం, వేరువేరు భాగాలుగా ఎగిరిపడ్డాయి.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది.

పసి బాలుడి ప్రాణం తీసిన కుక్క

-బాలుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఆర్బిఎల్ యజమాని
- శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మే 14ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణ శివారులోని ఓ పాలిషింగ్ యూనిట్ లో కార్మికులుగా పనిచేస్తున్న నీలం దత్తు, నీలం లావణ్య లు పనిచేస్తున్నారు. అదే కంపెనీ లోని ఓ గదిలో నివాసం ఉంటూ కుటుంబం పోసిన చేస్తున్న క్రమంలో ఓ కుక్క దాడి చేయడంతో దత్తు లావణ్యలా ఐదు నెలల పసి బాలుడు మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న ఆర్బిఎల్ కంపెనీ యాజమాని శ్రీనివాస్ రెడ్డి కార్మికులు దత్తు లావణ్య లకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించేసి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిబాలుడు సాయినాథ్ మృతి పట్ల చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ రూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశానని చెప్పారు. అలాగే వీధి కుక్కల బెడద నుంచి తాండూర్ నియోజక వర్గ ప్రజలని కాపాడేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్

దోమ మే 14 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన మంగలి వెంకటయ్య అనారోగ్యంతో మంగళవారం ఉదయం మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి ప్రగాఢ సానుభూతిని తెలిపి,వారి కుమారుడు శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో లింగయ్య, లక్ష్మణ్,అనంతయ్య,మహేష్, బాబు,సతీష్,వెంకటయ్య, పాపయ్య,రాములు,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి బీమా ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

తుంగతుర్తి మే 14 (ప్రజా జ్యోతి)
నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన నాతి యాదమ్మ ఇటీవల మరణించడంతో నామిని అయినటువంటి నాది సోమయ్యకు తుంగతుర్తి మండల

కేంద్రంలోని సహకార బ్యాంక్ నందు ప్రధానమంత్రి బీమా ఇన్సూరెన్స్ పథకంలో భాగంగా చెక్కును బాధిత కుటుంబానికి మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన నాతి యాదమ్మ సహకార బ్యాంక్ ఖాతా కలిగి ఇటీవల మృతి చెందగా నామిని కి ఇన్సూరెన్స్ చెక్ ను అందించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఖాతాదారులు బ్యాంకులో ప్రధానమంత్రి భీమ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమము లో మేనేజర్ శ్రవణ్ కుమార్ , ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్ ,సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బోరు నుండి వాటర్ ప్లాంట్ కు అక్రమంగా నీటిని తరలింపు నిలిపివేయాలని మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం

కోదాడ టౌన్ మే 14(ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లో ఇంట్లో వేసుకున్న బోర్ నుండి అక్రమంగా అనుమతులు లేకుండా చేస్తున్న నీటి తరలింపును నిలిపివేయాలని

స్థానికులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. వారి నివాసం వద్ద నుండి 400 మీటర్ల దూరంలో ఉన్న వాటర్ ప్లాంట్ కు నీటిని తరలించడం వల్ల సమీప నివాసాల వారి ఇండ్లలో బోర్లు ఎండిపోయి నేటి సమస్య ఉత్పన్నమైందని వినతి పత్రంలో పేర్కొన్నారు. వాల్టా చట్టం ప్రకారం నీటి తరలింపుకు అనుమతులు ఉండవని అధికారులు పరిశీలించి నీటి సరఫరాను నిలిపివేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు చలిగంటి ప్రసాద్, చలిగంటి రమేష్, చలిగంటి నాగరాజు, బాదిశ మహేష్, వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బాలికలకు విద్యానందిస్తున్న కళాశాల యాజమాన్యంపై కక్ష సాధింపు సరికాదు

కోదాడ టౌన్ మే 14 (ప్రజా జ్యోతి)
ఉమ్మడి జిల్లాలోని ఏకైక మహిళా కళాశాల గా గుర్తింపు పొందిన కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎల్ హెచ్ పి ఎస్ సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట్యా నాయక్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు నాయక్ లు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో

విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న కళాశాల కిట్స్ కళాశాల అన్నారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థులు చదివే కళాశాల కు అనుమతులు రాకుండా ఫిర్యాదులు చేయడం సమంజసం కాదన్నారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి అనుగుణంగా కళాశాల బాలికలకు ప్రమాణాలతో కూడిన విద్యానందిస్తుందన్నారు కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థినిలకు విద్యతో పాటు ఉచిత వసతి కూడా కల్పించిందన్నారు కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యాలభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకున్నారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు అండగా ఎల్ హెచ్ పి ఎస్ ఉంటుందన్నారు త్వరలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ విసిని క

"కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన.స్పందించిన అధికారులు

ఆకుతోటబావితండా గిరిజన రైతుల వడ్లు కొనుగోలు చేసి సకాలంలో లారీలు పంపాలని ధర్నా

భువనగిరి,రూరల్ మే 14 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్.ఎదుట మంగళవారం గిరిజన రైతులు ఆందోళన చేపట్టారు.ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై, కోనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు లారీలను ఏర్పాటు చేయకపోవడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదురుగా ధాన్యం రాశులను ఆరబోసి భువనగిరి మండలం ఆకుతోటబావితండ (ఏటిబి) రైతులు ఆందోళన చేశారు. మహిళ సంఘాల సభ్యులు మహిళ రైతులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్తాల ద్వారా రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి నిరసన వ్యక్తం చేశారు.వెంటనే స్పందించిన అధికారులు వచ్చి కోనుగోలు చేసిన బస్తాలను వెంటనే మిల్లులకు తరలించేందుకు లారీలను ఏర్పాటు చేస్తామని,ఉన్న ధాన్యాన్ని కూడా కోనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించేందుకు లారీలను ఏర్పాటు చేసి రైతులకు

ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన వెంటనే ఏటిబి తండా కొనుగోలు కేంద్రాల్లో లారీలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రైతులు సుధాకర్,శ్రీనివాస్,లక్ష్మణ్ ఉమ్లా నాయక్,రవిందర్ దేవేందర్,సాగర్,లాలు రవిందర్,రమేష్, రాములు శాంతమ్మ,పద్మా,సుగుణ సుజాత ,బుజ్జి,లక్ష్మి,నరేష్ శ్రీనివాస్, శ్రీశైలం, బిచ్చపతి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన -మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

నిడమానూరు, మే 14(ప్రజాజ్యోతి):
మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యదుళ్ల నర్సింహ్మారెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించి ఓదార్చారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యదుళ్ల నర్సింహ్మారెడ్డికి గత పది రోజుల క్రితం షుగర్ లెవెల్స్ ఎక్కువ కావడంతో డాక్టర్ లు కుడి కాలుని సగానికి తొలగించారు.ఆయనకు కుడి కాలును తొలగించిన విషయం తెలుసుకొని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏలాంటి అపాధ వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యదుళ్ల నర్సింహ్మారెడ్డిని పరామర్శించి ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి, హలియ మున్సిపాలిటీ చైర్మన్ యడవెల్లి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, మాజీ

ఎంపీపీ యదుళ్ల పద్మ,వెంకట్ రెడ్డి పీసీసీ డెలికేట్ మెంబర్, రాజన్నగూడెం ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,రాజన్నగూడెం తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, ఉన్నం చిన్నవీరయ్య, మాజీ ఎంపీటిసి మెరుగు మధు,సోమవారిగూడెం కాంగ్రెస్ నాయకులు చెరక శ్రీను, నారమ్మగూడెం తాజా మాజీ సర్పంచ్ కొండా శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వల్లభ్ రెడ్డి,దుబ్బాకుల రాంరెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు మజ్జిగపు దయాకర్ రెడ్డి,బత్తుల అశోక్,దేవిరెడ్డి నాగిరెడ్డి,ఎదుళ్ల సోమిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మండలి నాగేందర్ ,ఆనంద్, జీవన్ రెడ్డి,గోవర్ధన్, సుంకరబోయిన వెంకన్న,మోసాల శ్రీను,ప్రభాకర్,వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు,గ్రామ శాఖలు కాంగ్రెస్, పార్టీ యువ నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.హా

మామిడి రైతులను గోస పెడుతున్న దళారీలు

- జిల్లాలో మామిడికాయలకు మార్కెట్ లేక రైతుల ఇబ్బందులు
- ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్రూట్స్ కంపెనీ పేరా మావిడి కొనుగోలు
- చోద్యం చూస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

తుంగతుర్తి ప్రతినిధి మే 14 (ప్రజా జ్యోతి)
జిల్లాలో మామిడికాయలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించకపోవడంతో మామిడి తోటల యజమానులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మామిడి పూత నుండి కాయ వచ్చేంతవరకు లక్షలాది రూపాయలు మామిడి తోటలపై క్రిమిసంహారక మందుల కోసం వెచ్చిస్తే తీరా కాయలు తెంపి మార్కెట్ తరలిద్దామంటే జిల్లాలో మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో అనేకమంది రైతులు దళారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో . సూర్యాపేట జిల్లాలోని మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి. మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో అనేకమంది దళారులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి హైదరాబాద్ రేటుకె మీ మామిడికాయలను కొనుగోలు చేస్తామని రైతులను మోసం చేసి తీరా కాయలు దిగుమతి అనంతరం ధర ఎక్కువగా రాదని తాము చెప్పిన రేటుకే మామిడిని కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో అట్టి కాయలను దళారికే విక్రయించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. తాజాగా మద్దిరాల మండల కేంద్రంలో ఓ దళారి ఏకంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండానే ఫ్రూట్ కంపెనీ పేరుతో దుకాణం తెరిచి రైతులను నిట్ట నిలువునా మోసం చేస్తున్నాడు. దళారి ఏకంగా ఓ షెడ్డు ఏర్పాటు చేసి చుట్టుపక్కల మామిడి రైతుల కు మంచి రేటు పెడతానని ముందుగా నమ్మిస్తున్నాడు. ఆ తరువాత రైతు తీసుకొచ్చిన మామిడిని అక్రమ కాంటాలు వేస్తూ తనకు నచ్చిన రేటు వేస్తూ మామిడి రైతులను నిలువునా దోచుకుంటున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ మార్కెటింగ్ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని ఆ దళారీ ఇచ్చే డబ్బులకు ఆశపడి చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గత సంవత్సరం మామిడి కాయలు ఇచ్చిన రైతులకు నేటికీ లక్షల రూపాయలు బాకీ ఉన్నట్టు సమాచారం ఇదేంటని ప్రశ్నించిన మామిడి రైతులను తనకు ఇష్టం వచ్చిన భాషను వాడుతూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇతను రాత్రి సమయాల్లో కాంటాలు వేస్తూ తన ఇష్టం వచ్చిన రీతిలో మామిడికాయ లోడుల ధరను నిర్ణయిస్తూ, 100 కిలోల మామిడికాయలకు 10 నుంచి 20 కిలోల తరుగు పేరుతో తీస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేగాక వచ్చిన డబ్బులలో నూటికి పది శాతం కమిషన్ పేరా తీస్తూ మామిడి రైతులను నిలువునా దోచేస్తున్నాడని రైతులు వాపోతున్నారు.మామిడికాయ లోడులో కాయలన్నీ ఒకే సైజులో లేవని సగం లోడు ఖాళీ చేసిన తర్వాత తాను మొదట నిర్ణయించిన ధర కన్నా తగ్గించి ఇస్తే ఇవ్వండి లేకపోతే లేదని రైతులను నానా అవస్థలు పెట్టడంతో ఆ రాత్రి రైతులు ఎటు వెళ్లలేక దిగుమతి చేయక తప్పడం లేదనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జిల్లాలో మామిడి తోటలు అధికంగా ఉండడంతో మామిడికాయల మార్కెట్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో మామిడికాయల దళారీల దందా మూడు పూలు వారు కాయలుగా ఉందని మామిడి రైతులు వాపోతున్నారు. పండించిన మామిడికాయలను మంచి ధర కోసం హైదరాబాదు, వరంగల్ ప్రాంతాలకు తరలించాలంటే మామిడి రైతులకు రవాణా ఖర్చులు ఎక్కువ కావస్తుండడంతో దళారుల మాటలు నమ్మి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ దందాలో మార్కెటింగ్ ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని వారికి భారీ మొత్తంలో ముడుపులు అందుతున్నాయని మామిడి రైతులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం ఓ రైతు ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి బీఆర్ఎస్ నాయకుల అండదండలతో అట్టి దళారుని పోలీస్ స్టేషన్ కూడా పిలువకపోవడం విశేషం. గత మూడు సంవత్సరాల నుంచి యదేచ్ఛగా

ఈ వ్యాపార దళారి మామిడి రైతులను నిలువునా దోచుకుంటున్నాడు. ఓ పత్రిక ప్రతినిధి ఇట్టి విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లగా మామిడికాయలతో దాడి చేయించాడు ఆ వ్యాపార దళారి . హైదరాబాదులో పడే రేటే పెడతానని నమ్మ పలకడంతో మామిడి రైతులు నమ్మి ఇక్కడికి వస్తే నిలువునా దోచుకుంటున్నాడు.
ప్రశాంత్ మామిడి రైతు. అర్వపల్లి మండలం. అరపల్లి గ్రామం.
మామిడికాయల కొనుగోలు కేంద్రం మద్దిరాలకు ఈ మధ్యన మామిడికాయలు తీసుకెళ్లగా, రాత్రి 9 గంటల సమయంలో కాయల పాట నిర్వహించారు.
నేను తీసుకువెళ్ల కాయలకు ఒకటన్నుకు 25000 పాట పాడాడు, అనులోడు సమయంలో కాయల సైజు సరిగా లేదని ఒకటన్నుకు 10,000కి ఇస్తే ఇవ్వు లేకుంటే లేదని తేల్చి చెప్పాడు. దీంతో ఆ రాత్రి నేను ఆలోడును వరంగల్ తీసుకెళ్లాను. అక్కడ ఒకటన్నుకు 40 వేలు పడింది. దళారి వ్యవస్థలో మామిడికాయల రైతులను నిండా ముంచుతున్న అట్టి దళారిపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి రైతులు ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.
సురేష్... జిల్లా మార్కెటింగ్ అధికారి
మద్దిరాల మండల కేంద్రంలో విజయలక్ష్మి ఫ్రూట్స్ కంపెనీ పేరుతోనిర్వహిస్తున్న దానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. అనుమతులు లేకుండా మామిడి నిమ్మ కాయలకు కొనుగోలు చేయడానికి . తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకొని కొనుగోలు నిర్వహించాలి దీనిపై చట్టపరంగా వ్యవహరిస్తామని తెలిపారు .

ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన ఆర్డీఓ పై చర్యలు తీసుకోవాలి

-టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల కమిటీ డిమాండ్

నాంపల్లి, మే,14(ప్రజా జ్యోతి):
ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. ఆర్డీఓ మరియు పోలీసులపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒ లకు రోజుకు రూ 600, ఒపిఒ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం.61 ని ఈ నెల11న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఒ, ఎపిఒలకు రూ 3150 లు చెల్లించగా,నారాయణఖేడ్ లో 2400 మాత్రమే ఇచ్చారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఓ మరియు పోలీసులపై చర్య తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, జంపాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

ఇంటింటికీ తాగునీరు అందించాలి

కోదాడ టౌన్ మే 14 (ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని పలు వార్డులో తాగునీటి సమస్య నెలకొందని, వెంటనే పరిష్కరించాలని పలు వార్డుల మహిళలు

కోరుతున్నారు. 21, 22, 29, 30, 31 వార్డుల మహిళలు మంగళవారం పట్టణ ప్రత్యేక అధికారి, డిస్ట్రిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ సురేష్ రెడ్డికి సమస్యను వివరించారు. మంచినీటి సమస్యపై ఆయన స్థానికులను వివరాలు అడిగితెలుసుకున్నారు. వెంటనే ఆయన సమస్యను పరిశీలించి ప్రతి ఇంటికి మంచినీరు అదే విధంగా చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక మహిళలు ఉన్నారు.

ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ

కోదాడ టౌన్ మే 14 (ప్రజా జ్యోతి)
మంగళవారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని

నిర్వహించారు మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హా స్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు ఈ సందర్భంగా వంద మంది పిల్లలకు స్వర్ణప్రాసనమందును ఉచితంగా అందజేశారు.ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర లక్ష్మీ ప్రసన్న, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి ఓరుగంటి నిఖిల్ బెల్లే భరత్ కందిబండ నిఖిల్ నాగరాజు కట్ట భరత్ కుమార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

కోర్టు భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రికి వినతి

కోదాడ టౌన్ మే 14 (ప్రజా జ్యోతి)
సూర్యాపేట జిల్లా కోదాడ లో నూతన కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎం ఎల్ ఏ పద్మావతి లకు పలువురు న్యాయవాదులు విన్నవించారు. కోదాడ లో గతంలో 2 కోర్టు లు వుండగా, మరో రెండు కోర్టు లు ఏర్పాటు చేశారని, మొత్తం 4 కోర్టు లు పని చేస్తున్నాయని న్యాయవాదులు వారికి తెలిపారు. కోదాడ లో 5 కోర్టుల భవన నిర్మాణానికి గత ఫిబ్రవరి22న శంకుస్థాపన జరిగిందని, నిర్మాణ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని వారి దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత నిర్మాణ పనులపై దృష్టి సారించి, పనులు వేగవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మేకల వెంకట్రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, న్యాయవాదులు ఈదుల కృష్ణయ్య, చల్లా కొండల్ రెడ్డి, ముల్కా వెంకట్ రెడ్డి, కే ఎల్ ఎన్ ప్రసాద్, బండి వీరభద్రం తదితరులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు

- పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్
- సీసీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ సాయుధ బలగాల పహారా
- 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 14: నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 శాసనసభా నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన దిచ్పల్లిలోని సీఎంసీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చారు. ఆయా సెగ్మెంట్ల నుండి తరలించిన ఈవీఎంలను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూంలలో నియోజకవర్గాల వారీగా క్రమపద్ధతిలో అమర్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో పాటు, అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేశారు. పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ కల్మేశ్వర్ ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకున్న
ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14. కామారెడ్డి మండలము గర్గుల్ గ్రామానికి చెందిన చెందిన అలేఖ్య శస్త్ర మరియు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ ఓ సి)నుంచి రూ. 5.లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గర్గుల్ గ్రామానికి చెందిన నారా గౌడ్ కూతురు అలేఖ్య ను చాల ఆసుపత్రిలో చూపించారు శస్త్ర చికిత్స చేయించాలని దానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చవుతుందని ఆస్పత్రి వాళ్ళు తెలిపారు ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబానికి అదే సమయంలో ఇంటి యజమాని నారా గౌడ్ మరణించడంతో నిస్సహాయులుగా ఉండిపోయారు. గ్రామ సర్పంచ్ ఈ విషయాన్ని షబ్బీర్ అలీ దృష్టికి తీసుకురాగా షబ్బీర్ అలీ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంగళవారం 5 లక్షల రూపాయలు ఇప్పించి కుటుంబాన్ని ఆదుకున్నారు. అలేఖ్య కుటుంబం షబ్బీర్ అలీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలి

- పలు రైస్ మిల్లను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్
- దాదాపు రైతుల ఖాతాలో నగదు జమ
- త్వరగా ధాన్యాన్ని తరలించాలని పర్యవేక్షణ
- జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ
- తడిసిన ధాన్యాన్ని కూడా బాయిల్డ్ మిల్లుకు తరలిస్తాం

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14 నేడు, రేపు ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యాన్ని రాత్రి పొద్దుపోయాక కూడా లిఫ్ట్ చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని శాబ్దిపూర్ లో కొనుగోలు కేంద్రాన్ని, క్యాధంపల్లి లో ఓం శ్రీ వెంకటేశ్వరా బాయిల్డ్ రైస్ మిల్లును, పాల్వంచ మండలంలోని భావనిపేట లో భూలక్ష్మి రైస్ మిల్, గాయత్రీ బాయిల్డ్ రైస్ మిల్లులను జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు వర్షాలు కురిసే సూచనలున్నందున ధాన్యం రాశులను త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు కూడా ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఎగిరిపోకుండా చూసుకోవాలని కోరారు. అధైర్యపడవద్దని తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని అన్నారు. కాగా తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం తగ్గేలా చూడాలన్నారు. అనంతరం బాయిల్డ్, రా రైస్ మిల్లులను సందర్శించి అక్కడ వేచి ఉన్న లారీలలో ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేసుకోవాలని, ట్రక్ షీట్ జారీచేయాలన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా మిల్లులకు వచ్చిన లారీలను 24 గంటల లోగా అన్ లోడ్ చేసుకొని త్రిప్పి పంపితే తిరిగి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్ చేసి పంపడానికి అవకాశముంటుందని అన్నారు. ఈ రబీ సీజన్ లో ఇప్పటి వరకు 42,142 మంది రైతుల నుండి 526 కోట్ల విలువ గల 2,38,488 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన చేస్తూ 84 శాతం మేర 441 కోట్లు రైతుల ఖాతాలో జమచేశామని చేశామని, మిగతా డబ్బులు రైతుల ఖాతాలో త్వరలో జమచేస్తామని చంద్ర మోహన్ తెలిపారు. వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేస్తూ త్వరగా డబ్బులు ఖాతాలో జమచేస్తుండడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల ఉప తహసీల్దార్లు పాల్గొన్నారు.

పిట్లంలో ఘనంగా నర్సుల దినోత్సవం

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 14 జుక్కల్ నియోజకవర్గం పిట్లం కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. వికిషన్ మాట్లాడుతూ. నైటింగేల్ స్ఫూర్తితో నర్సులు గొప్పగా సేవచేయాలన్నారు. 46 మంది నర్సుల సేవలను గుర్తించి, వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కోశాధికారి కాశిరెడ్డి, సభ్యులు రాజు, బెజగం శేఖర్, దన్నారపు సంతోష్, అఖిల్ సాయి, బాలు, వైద్యులు శివకుమార్ పాల్గొన్నారు.

భక్తులను నిలువు దోపిడి చేస్తున్న వక్ఫ్ సిబ్బంది

- వెండి, బంగారం వస్తువులు వక్ఫ్ సిబ్బంది జేబులోకి
- బడాపహాడ్‌లో మా ఇష్టం అంటున్న వక్ఫ్ సిబ్బంది

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 14 బడాపహాడ్‌లో కోరికలు నెరవేరగానే మొక్కులు చెల్లించుకుందామని వచ్చిన భక్తులు వక్ఫ్ సిబ్బంది చేసే నిలువు దోపిడీతో గజగజ వణికి పోతున్నారు. నిజామాబాదు జిల్లా వర్ని మండలం లోని బడాపహాడ్ సయ్యద్ షాదుల్లా హుస్సేనీ దర్గా వద్ద వక్ఫ్ సిబ్బంది దోపిడీతో భక్తులు హడలెత్తిపోతున్నారు. వక్ఫ్ బోర్డు అదీనంలొని ఈ దర్గా వద్దకు ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. అత్యంత ప్రాచీనమైన ఈ దర్గాకు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. తలనీలాలను సమర్పించడం, మేకలను బలిఇవ్వడం, ఒంటె, గుర్రం రూపాలతో తయారు చేసిన వెండి బంగారు వస్తువులను సమర్పించడం ద్వారా తమ మొక్కులు తీర్చుకుంటారు. భక్తులలోని అమాయకత్వాన్ని, భక్తి భావాన్ని వక్ఫ్ సిబ్బంది తమకు అనుకూలంగా మార్చుకుని దోపిడీకి తెగబడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తప్పనిసరి పరిస్థితుల్లో వక్ఫ్ సిబ్బంది డిమాండ్ చేసినంత సొమ్ము ముట్టచెప్పక తప్పడం లేదు. ప్రతిశుక్ర వారం, ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు పూజ కోసం దర్గా లో ప్రవేశించగానే సిబ్బంది దోపిడీపర్వం ప్రారంభమవుతుంది. మొక్కు తీర్చుకోవడానికి తీసుకు వచ్చిన పూజసామాగ్రిని వక్ఫ్ సిబ్బంది తమ చేతులలోకి తీసుకుంటారు. 1500నుంచి 2000 వరకు హుండీలో వేయ వలసిందిగా డిమాండ్ మొదలవుతుంది. భక్తులు తీసుకు వచ్చిన సామాగ్రి లోని వెండి, బంగారం తో చేసిన వస్తువులను హుండీలో వేయనీకుండా సిబ్బంది చేతి లోకి తీసుకుంటున్నారు. హుండీలో వేయ వలిసిన అభరణాలు వక్ఫ్ సిబ్బంది జేబు లోకి వెళ్ళి పోతున్నాయి. మొక్కు తీర్చుకుంటే ఇవ్వవలసిన మొత్తం కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. భక్తులు హుండీలో వేసే సొమ్మును సైతం తమ చేతిలోకి లాక్కొని జేబులలో వేసుకుంటున్నారు. మొక్కు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు సిబ్బంది చెప్పిన మొత్తం ఇవ్వక పోతే మొక్కు తీర్చనీయ కుండా అడ్డుకుంటున్నారు. దీనితో తప్పనిసరి పరిస్థితుల్లో సిబ్బంది డిమాండ్ చేసిన మొత్తం భక్తులు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వక్ఫ్ సిబ్బందినీ ప్రశ్నిస్తే గంటల తరబడి నిలబెడుతున్నారు. వసూళ్లు మా ఇష్టం అంటున్న వక్ఫ్ సిబ్బంది. భక్తుల వేసే కానుకలు హుండీలో కాకుండా చేతిలోకి తీసుకోవడంపై వక్ఫ్ సిబ్బంది సమాధానం పలు అనుమానాలకు దారితీస్తుంది.. ప్రస్తుతం దర్గా కాంట్రాక్ట్ కాలపరిమితి ముగియడంతో వక్ఫ్ సిబ్బంది ఆధీనంలో ఉంది.. ఒక సూపర్డెంట్ ఒక డిప్యూటీ సూపర్డెంట్ దర్గా వ్యవహారాలు పర్యవేక్షిస్తున్నారు. సిబ్బంది వ్యవహార శైలికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. హుండీలో వేయాల్సిన కానుకలపై ఎవరైనా ప్రశ్నిస్తే మా ఇష్టం అనే సమాధానం సిబ్బంది నుంచి వస్తుంది. శుక్రవారం, ఆదివారాలలో ప్రతిరోజు లక్ష రూపాయలకు పైగా సిబ్బంది తమ జేబుల్లో వేసుకుంటున్నారు. ఫలితంగా వక్ఫ్ బోర్డు ఖజానాకు భారీ ఎత్తున గండి పడుతుంది. భక్తులు దూర ప్రాంతాల నుంచి రావడంతో సిబ్బందితో వివాదాలకు దిగకుండా అడిగిన మొత్తాన్ని ఇవ్వాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేసిన
కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు: మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 14 జుక్కల్ నియోజకవర్గం జహీరాబాద్ పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం మద్నూర్ డోంగ్లి మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు, అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేసినందుకు ప్రతి ఒక్కరికి జుక్కల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మద్నూర్ మండల బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు బన్ని పటేల్ స్వగ్రామం అయినా లచ్చన్ గ్రామం లో కార్యకర్తల తో సమావేశం అయిన మాజీ ఎమ్మెల్యే కార్యకర్తల కృషి పట్ల అభినందించారు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, బీఆర్ఎస్ పార్టి కుటుంబ మహాశయులకు హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. గత కొన్ని నెలలుగాజహీరాబాద్ పార్లమెంట్ లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు, శక్తివంచన లేకుండా కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడంతో నాయకుల్లో కార్యకర్తలు షిండే ధన్యవాదాలు పట్ల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

సురేష్ షెట్కార్ విజయం సాధించడం కోసం
శ్రమించిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికి ధన్యవాదములు తెలిపిన
కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్వార్ వినోద్

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 14 జుక్కల్ నియోజకవర్గం లోని జహీరాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు, శక్తివంచన లేకుండా కృషి చేసిన జుక్కల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తేలియజేసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్వార్ వినోద్. మన శ్రమకు ఫలితం దక్కేలా మన అభ్యర్థి సురేష్ షెట్కార్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశిస్తున్నాము అని తేలియజేసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్వార్ వినోద్ వారి తో పాటు పాల్గొన గుల్ల మాజీ సర్పంచ్ విట్టల్ పటేల్, మాజీ ఎంపీపీ లక్ష్మణ్ పటేల్, మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్, బాబురావు పాటేల్, సాయికర్ణ జాధవ్, సాయద్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో యువతకు భవిష్యత్తుపై అవగాహన

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14. ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో, మంజీరా డిగ్రీ కళాశాలలో యువతకు, "యువత-భవిష్యత్తు-అవగాహన"అనే కార్యక్రమం పై కోడిప్యాక సత్యనారాయణ చే అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు పోలబోయిన సత్యం మాట్లాడుతూ, యువత ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని గమ్యాన్ని చేరుకొనడంలో తమ వంతు కృషి చేయాలని, తద్వారా భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలవగలుగుతారని, నేటి యువతకు ఎన్నో అవకాశాలు విద్యాపరంగా, సాంకేతిక పరంగా అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, కోశాధికారి తోర్నాల సుధాకర్, సభ్యులు వెంకటరమణ మంజీరా కళాశాల డైరెక్టర్ గురవేందర్ రెడ్డి, మోటివేటర్, కొడిప్యాక సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రాజంపేట మండలంలో పర్యటించిన బీబీ పాటిల్ తనయుడు

రాజంపేట ప్రజా జ్యోతి మే 14 :- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని రాజంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ పర్యటించారు. బీజేవైఎం రాజంపేట మండల ఉపాధ్యక్షులు పోలీస్ కృష్ణ ప్రసాద్ పాటిల్, బీజేవైఎం నాయకులు బాలాజీ లతో కలసి కామారెడ్డి జిల్లాలోని రాజంపేట,మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఓటింగ్ సరళి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై
లాఠీ చార్జి చేయించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి

- వై సత్యనారాయణ టిఎఫ్‌టిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14 నారాయణ ఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రాంతంలో ఎన్నికల విధులు నిర్వ హించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన 5 రోజుల భత్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నందుకు, అమానుషంగా, అమానవీయంగా, రెండు రోజులు ఓపికతో విధులు నిర్వహించిన వారిపై పోలీసులతో లాఠీ చార్జి చేయించాడని టిఎఫ్టిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు వై. సత్యనారాయణ, సిహెచ్. అనిల్ కుమార్ లు పత్రిక ప్రకటన లో ఖండించారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన బత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసు బలాలతో ప్రయోగాలు చేయడం అత్యంత దారుణమని ఎన్నికల శిక్షణలో ఉపాధ్యాయులు విధుల పట్ల ఎంతో అంకిత భావంతో పనిచేస్తారని పొగిడిన అధికారులే, పనులు ముగించుకున్నాక దాడులు చేయించడం అత్యంత దారుణం. ఈ ఘటనను ఖండిస్తూ, గొడవకు కారణమైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నిక సంఘాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో సిబ్బందికి ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ పై ప్రభుత్వం పిఓ /ఏపీ ఓలకు -3000o150=3150 .ఓపిఓ లకు -1600o150=1750 స్పష్టమైన ఆదేశాలూ జారీ చేసినప్పటికీ కొన్ని జిల్లాల్లో మాత్రంఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ఎలక్షన్ విధులు నిర్వర్తించిన సిబ్బందికి ఇచ్చే డబ్బులను తక్కువగా ఇచ్చారు. కావున తక్కువగా చెల్లించిన నియోజిక వర్గాలలో రెమ్యూనరేషన్ వెంటనే చెల్లిచాలని ఓ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేసారు.

సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం
కొనుగోలు విక్రయాలను వేగవంతం చేయాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14 సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలను వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సహకార సంఘాల అధికారులను కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని జెసి చాంబర్లు సహకార సంఘాల అధికారులతో దాన్యం నిలువలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న దాన్యం బస్తాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు లారీల ద్వారా తీసుకువచ్చి రైస్ మిల్లులలో దింపే విధంగా సివిల్ సప్లై ఉప తాసిల్దార్లు చూడాలని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు ఉంచవద్దని సూచించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు లారీలను కేంద్రాలకు పంపి దాన్యమును ఎప్పటికప్పుడు రైస్మిల్లకు పంపించాలని కోరారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం, సహకార సంఘాల అధికారులు పాల్గొన్నారు.

ముంచుకొస్తున్న ఖరీఫ్ సీజన్

★మరోపక్క విద్యా సంవత్సరం! ★ కాంగ్రెస్ పార్టీకి పెను సవాల్!

నందిగామ, మే 14(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో పెను సవాల్ గా ఖరీఫ్ సీజన్ 2024-2025 ప్రారంభం కావడం రైతులు వ్యవసాయ భూములు దున్నుకొని ఖరీఫ్ సీజన్ కు సిద్ధమయ్యారు, అంతేకాక నూతన విద్యా సంవత్సరం 2024-25 సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రారంభం జూన్ 13న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి, ఇంతే కాక ఆగస్టు 15 లోపల రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు, ఈ విధంగా రాబోయే రెండు మూడు నెలల లోపల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పైన పెను భారం పెను సవాల్ ఎదుర్కోక తప్పదని చెప్పవచ్చు, ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలతోనా రైతే రాజ్యం రైతు దేశానికి వెన్నెముక అనే మాటలతో నా ప్రసంగాలు ఇవ్వడం తప్ప రైతుల పట్ల రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలు రైతు భరోసా నిధులు రుణమాఫీ నిధులు సకాలంలో అందజేయని ప్రభుత్వాలు సీజన్ అయిపోయిన తర్వాత ఉపయోగం లేని నిధులను ఎందుకు విడుదల చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రతి సంవత్సరం జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సంగతి ప్రభుత్వానికి తెలవదా అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు రబీ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సంగతి ప్రభుత్వాలకు ఎందుకు తెలవటం లేదు, ఆ సమయంలో రైతులకు ఇవ్వాల్సినటువంటి సబ్సిడీ రుణాలు సబ్సిడీ ఎరువులు, రైతు భరోసానిధులు, బ్యాంకులో ఉన్న పంట రుణాల మాఫీ ఎందుకు చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి, ఎన్నికల ముందు ఏదో ఒక మాట చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చే ప్రభుత్వాలు టిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయారు, గత ప్రభుత్వం తప్పుడు విధానాలు అవలంబించడం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రజ

లు పట్టం కట్టారు, కానీ ఎక్కడ ఉంది హామీలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 తారీఖు లోపు ప్రతి రైతు అకౌంట్లో రైతు భరోసానిధులు 7500 ఇస్తామని చెప్పి వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం అనే మాట ఎక్కడ ఉందని రైతులు ప్రశ్నిస్తున్నారు, అప్పుడే మాటకు విలువ గౌరవం పోయిన సంగతి ఈ రాష్ట్ర ప్రజలు గుర్తించారు, కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి 10 సంవత్సరాల పాలనను నట్టేటము వచ్చిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో మోసానికి గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇది వాస్తవం కాదా ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలని ప్రజలు కోరుతున్నారు, రుణమాఫీ కంటే ముందు ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతు భరోసా కింద ఎకరాకు 7500 ఎలాంటి షరతులు లేకుండా ఆరు ఎకరాల నుంచి పది ఎకరాల భూమి కలిగిన ప్రతి రైతుకు అందజేయాలని పట్టా భూమి కలిగిన రైతులు డిమాండ్ చేస్తున్నారు, కౌలు రైతుకు ఏ విధంగా ఈ ప్రభుత్వం డబ్బులు ఇస్తుందో రాబోయే రెండు మూడు నెలల లోపల తెలుస్తుందని ఎలాంటి వ్యవసాయ భూమిలేని నిరుపేద కుటుంబాలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఈ ప్రభుత్వం ఏ విధంగా చెల్లిస్తున్న సంగతి కూడా బహిర్గతం కావడం తథ్యం అంతేకాక ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటికీ గృహ వినియోదారుల నుంచి కరెంటు బిల్లు వసూలు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారుల పైన ఈ ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదని గ్యాస్ సిలిండర్ ప్రతి మహిళకు 2500, ఇంటర్మీడియట్ చదువుతున్న మహిళలకు స్కూటీ వాహనాలు డిసెంబర్ లోపల రెండు లక్షల ఉద్యోగాలు ఈ ప్రభుత్వానికి పెను సవాల్ మారడం ఖాయం, ఈ రాష్ట్రం ఆర్థిక సంక్షేభంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా బయట పెడుతుందని ప్రతి ఒక్కరు ఆలోచన చేస్తున్నారు, ఇంతే కాక జూన్ 13న నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తినడానికి తిండి లేని కూలీలు తమ బిడ్డలను చదివించుకోవడానికి డబ్బులు లేక ప్రభుత్వ పాఠశాలలో అరకొర వసతుల మధ్యన చదివించుకుంటున్నారు, పాఠశాలలో పునర్ ప్రారంభం కావడానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే దగ్గరపడ్డాయి ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థుల సంక్షేమం కోసం ఉచిత పాఠ్యపుస్తకాలను ముద్రణ ఉచిత దుస్తులు, రెసిడెన్షియల్ మహాత్మ జ్యోతిరావు పూలే, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలతో పాటు, మైనార్టీ గిరిజన సంక్షేమం గురుకుల పాఠశాల విద్యార్థుల స్థితిగతుల పట్ల వచ్చే వర్షాకాలంలో ప్రభుత్వ పాఠశాలలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు విషయ సర్పాల బారిన పడకుండా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి ఒక్కరిగా ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు దుస్తులు బెడ్ సీట్లు ప్రతి ఒక్కటి సమకూర్చాలి.

ఈ విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి జూన్, జూలై, ఆగస్టు ,మాసంలో అన్ని వడదుడుకులు కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చింది, కానీ కాంగ్రెస్ ప్రభు త్వం కేవలం పార్లమెంట్ ఎన్నికలు వచ్చే స్థానిక సంస్థ ఎన్నిక లు కోసం మొక్కుబడిగా హామీలు ఇవ్వకుండా ఇచ్చిన హామీ లను తక్షణమే జూన్ నెల లోపల రైతు భరోసానిధులు, జూన్ మాసంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్య వసతులు ఆగస్టు 15 లోపల రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం ముక్కంటున్ని వేడుకున్న ముక్కెర పరివారం

అల్లాదుర్గం మే 14 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం మండలంలోని చిల్వేర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త ,ముక్కెర శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి,జహీరాబాద్ బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలుపు కోరుతూ ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం , శ్రీభ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థి గాలి అనిల్ కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి వేడుకున్నారు.ఆయనతో పాటు నర్సింహ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

జగదేవ్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

జగదేవ్పూర్, మే 14(ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన జగదేవ్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ 2024-2025 విద్యా సంవత్సరానికి గానూ మొదటి సంవత్సరం విద్యాబోదనకు అడ్మిషన్లు ప్రారంభమైనాయని కళాశాల ప్రిన్సిపాల్ బానోతు రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొదటి ప్రభుత్వ జూనియర్ కళాశాలగా పేరుగాంచిన స్థానిక కళాశాల గత 50 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాల్లో నిలిపిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ కళాశాలలో విద్యాభ్యాసం చేసిన ఎంతోమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాల్లో కొనసాగడమే కాకుండా వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి వెలుగొందుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మొదటి దశ అడ్మిషన్లు కొనసాగుతాయని తెలిపారు. అర్హత కలిగిన అధ్యాపకుల బోదనలతో కొనసాగుతున్న ఈ కళాశాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ ఇ సి కోర్సులతో పాటు వృత్తి విద్యాకోర్సులలో ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో బోదనలు జరుగుతాయని ప్రిన్సిపాల్ రాజన్న వివరించారు.

నీలం మధును కలిసిన మాజీ సర్పంచ్ పాత్కుల లిలాదేవి

తొగుట మే 14(ప్రజా జ్యోతి): తొగుట మండలానికి చెందిన వెంకట్రావుపేట గ్రామ మాజీ సర్పంచ్ పాత్కుల లిలాదేవి వెంకటేశం నీలం మధు ముదిరాజ్ ని తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి మెదక్ లో బహుజన బిడ్డ కాంగ్రెస్ జెండా 2 లక్షల మెజార్టీతో గెలిసి సొన్నియమ్మ కి బహుమతి ఇవ్వబోతున్నం అని నీలం మధు కి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు ఆక్కరం సత్తయ్య, లింగపూర్ సత్తయ్య, వోలపు నారాయణ పాల్గొన్నారు.

యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ

హుస్నాబాద్, మే 14 (ప్రజా జ్యోతి):హుస్నాబాద్ పట్టణంలోని కెబి కాలనీలో క్రికెట్ ఆడుతున్న యువకులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు బోనగిరి రజిత క్రికెట్ కిట్ పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. సరైన క్రికెట్ క్రీడా వస్తువులు లేక యువకులు క్రికెట్ ఆడుతుండడాన్ని గమనించి తన సొంత ఖర్చులతో క్రికెట్ కిట్ ను టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. క్రికెట్ కిట్ అందజేసిన బోనగిరి రజిత కు యువకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రజితను కేడం లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.

ఇప్కో సమస్త డ్రోన్ అందజేత

చిన్నకోడూర్, మే 14 (ప్రజాజ్యోతి):ఇప్కో సమస్త రైతుల కోసం పిచికారి డ్రోన్ అందజేసినట్లు చైర్మన్ ఏలేటి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు 16 లక్షల విలువగల డ్రోన్, ఎలక్ట్రికల్ ఆటో ను చిన్నకోడూరు సమస్త కు అందించినట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచడానికి ఈ డ్రోన్ ఉపయోగపడుతుందన్నరు.మండలంలోని సహకార సంఘం లోని రైతులు ఈ డ్రోన్ ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి కృపాకర్, కృష్ణ, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్

చేర్యాల ప్రజాజ్యోతి : రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా (29)మృతి చెందాడని ఆరోపిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో యువకుడి కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటన మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. భాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబ్ పాషా(29) వృత్తి రీత్యా లారీ డ్రైవరుగా పనిచేస్తున్నాడు. గత రాత్రి చేర్యాల నుండి సిద్దిపేటకు వెళ్తుండగా చేర్యాల మండలం తాడూరు క్రాసింగ్ వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతుండగా రోడ్డు కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో బైక్ అదుపు తప్పి కల్వర్టుకు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే

మృతి చెందినట్లు తెలిపారు.యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపిస్తూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులు,లారీ డ్రైవర్లు చేర్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి గంట పాటు ఆందోళనకు దిగారు. ఈ సంధర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోనే యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా మృతి చెందినట్లు తెలిపారు. గతంలో సైతం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన మృతుడు యాకుబ్ బాబా కుటుంబానికి రోడ్డు కాంట్రాక్టర్,ప్రాజెక్ట్ మేనేజర్ 15లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మృతుడి కుటుంబ సభ్యులు, లారీ డ్రైవర్లతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుంది

- రంజిత్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తల కృషి వెలకట్టలేనిది.

- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి

చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో భారీ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆదరణ పెరిగింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలే రంజిత్ రెడ్డికి

అండగా ఉన్నాయన్నారు. గ్రామాలలో ప్రజలంతా గడ్డం రంజిత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకొని చేయి గుర్తుకే అధిక సంఖ్యలో ఓట్లు వేశారన్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు అని అన్నారు. చేవెళ్ల మండలంలో రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గత నెల రోజులు నుంచి ఎండనక రాత్రనక అహర్నిశలు ప్రచారం చేసి రంజిత్ రెడ్డి ని గెలిపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమమే ఆయనను గెలిపిస్తాయన్నారు. అందరితో కలిసి పోయే తత్వం ప్రజలకు అండగా ఉంటు సహాయపడే వ్యక్తి గడ్డం రంజిత్ రెడ్డి అని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ లో రంజిత్ రెడ్డి విజయం ఖాయమని వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కావ్య హరేందర్ గౌడ్

*** కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఎంతగానో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి**

మొయినబాద్ మే 14 (ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల్లో ప్రచారంలో మూడు నెలలుగా మండుటు ఎండలు లెక్కచేయకుండా ప్రతి ఒక్క నాయకులూ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఎంపీ రంజిత్ రెడ్డి. గెలుపు కోసం మద్దతుగా పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులకు సైనికులుగా పనిచేసి విజయం వైపుకు దూసుకెళ్లిపోతున్న రంజిత్ రెడ్డి. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కలిసికట్టుగా పని చేసినందుకు ఎంపీ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని కావ్య హరేందర్ గౌడ్ దీమా వ్యక్తం చేశారు. మంగళవారం ప్రజా జ్యోతి ప్రతినిధితో కావ్య గౌడ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెం

టీలు పేద ప్రజలకు మేలు జరుగుతుందని. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రమంతటా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం. మహిళలు ఉచిత బస్సు సౌకర్యంతో సంతోషం ఉన్నారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్. ప్రతి మహిళకు రూ.2.500 ఆర్థిక సాయం. ఇళ్లల్లో వాడే విద్యుత్ 200 యూనిట్ల కరెంటు ఉచితం. ఇందిరమ్మ ఇల్లు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం. పింఛనుదారులకు నెలకు రూ.4000 పింఛను. ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లతో ప్రజలకు మేలు జరుగుతుందని. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని కావ్య హరేందర్ గౌడ్ దీమ వ్యక్తం చేశారు. చేవెళ్లలో డాక్టర్ రంజిత్ రెడ్డి విజయం ఖాయం అన్నారు.

ఘనంగా ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్,ప్రధాన కార్యదర్శి వై.పండరి

నారాయణ్ ఖేడ్ మే 14(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను మనూరు మండల పరిధిలోని బోరంచనల్ల పోచమ్మ దేవాలయం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు

అబ్దుల్ రహీం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ పూలే సేవా సమితి జిల్లా నాయకులు తయ్యాబ్, అంబేడ్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతప్ప, ఔదత్ పూర్ గ్రామ పలువురు అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు.

మొరాయించిన ఈవీఎంలు కష్టాలలో యెన్కెపల్లి ఓటర్లు

*** రెండు బూతులు ఉండగా ఆలస్యంగా జరిగిన ఎలక్షన్స్ ఇంకా ఒక్క బూతు పెంచాలి**

*** ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుటుంబం**

*** మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి**

మొయినాబాద్ మే 13 (ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల్లో ఆయా గ్రామాలలో ప్రశాంతంగా ముగిస్తాయి. మొయినాబాద్ మండల కేంద్రంలోని యెన్కెపల్లి గ్రామంలో రెండు పోలింగ్ బూతులు ఉండగా ఆలస్యంగా ముగిసిన ఎలక్షన్స్ ఈవీఎంలు పరికరాలు పనిచేయకపోవడంతో సాయంత్రం 6 ముగియవలసిన ఎలక్షన్స్ రాత్రివేళ ఇంటికి వరకు ఎందుకు కారణం ఈవీఎం పరికరాలు పనిచేయకపోవడం. 2431 ఓటర్లు ఉండగా రెండు బూతులు ఉండడంతో ఆలస్యంగా జరిగాయి. ప్రజలు 3 బూతులు ఉంటే ఇంత ఆలస్యం కాదు కదా అని ప్రజలు బాధ వ్యక్తం చేశారు. గ్రామంలో 2431 ఓటర్లు ఉండగా 1740 ఓటర్లు ఓటు నమోదు చేసుకున్నారు. చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి తన కుటుంబంతో కలిసి యెన్కెపల్లి గ్రామంలో ఓటు నమోదు చేసుకున్నారు.మధ్యాహ్న సమయంలో ఈవీఎం మొరాయించగా స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి అక్కడే ఉండి అధికారులతో మాట్లాడి దగ్గరుండి పోలింగ్ పర్యవేక్షించారు. సీఐ పవన్ కుమార్ రెడ్డి సార్ గారికి యెన్కెపల్లి ఓటర్లు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

సిర్గాపూర్‌లో ఘనంగా ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

*** మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్యా స్వామి ఆధ్వర్యంలో**

సిర్గాపూర్ మే 14(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్యా స్వామి ఆధ్వర్యంలో మంగళవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి అందరికి పంచి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్వప్న శంకరయ్యా స్వామి మాట్లాడుతూ... అందరికి మంచి కోరే మా ప్రియతమా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు అండగా నిలబడే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మనీష్ పాటిల్, శ్రీనివాస్ రావు,కడ్పల్ సొసైటీ చైర్మెన్ జలీల్,సాబెర్, అజీమ్, గౌస్, విట్టల్, రాజు తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



నాయిస్ కలర్‌ఫిట్ ప్రో 5 సిరీస్ వాచ్

నాయిస్ కంపెనీకి మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది.. ఈ కంపెనీ వివిధ రకాల ప్రోడక్ట్ లను మార్కెట్ లోకి విడుదల చేసింది.. తాజాగా ఈ కంపెనీ స్మార్ట్ ఫోన్ ను మార్కెట్ లోకి తీసుకు రానుంది.. నాయిస్ కొత్త కలర్ ఫిట్ ప్రో 5 సిరీస్‌ను లాంచ్ చేసింది. ఇందులో రెండు మోడల్‌లు ఉన్నాయి. ప్రామాణిక నాయిస్ కలర్‌ఫిట్ ప్రో 5, నాయిస్ కలర్‌ఫిట్ ప్రో 5 మాక్స్ అని పిలిచే ప్రీమియం వెర్షన్ అని చెప్పవచ్చు.ఈ ఫీచర్స్ అన్నీ అప్డేట్ వస్తున్నాయి.. ఈ కొత్త స్మార్ట్ వాచ్ ఫీచర్స్, ధర గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ఈ స్మార్ట్‌వాచ్ 390 x 450 రిజల్యూషన్‌తో 1.85-అంగుళాల అమోల్డ్ డిస్‌ప్లేను కలిగి ఉంది. అయితే, మాక్స్ వేరియంట్ 410 x 502 రిజల్యూషన్‌తో కొంచెం పెద్ద 1.96-అంగుళాల అమోల్డ్ డిస్‌ప్లేతో వస్తుంది. రెండు డిస్‌ప్లేలు గరిష్ట ప్రకాశాన్ని అందిస్తాయి. 600నిట్స్ డివైజ్ ప్రకాశవంతమైన స్క్రీన్‌లను కలిగి ఉంటుంది. ఈ కొత్త స్మార్ట్‌వాచ్‌లు డెస్ట్, నీటి నిరోధకతకు సాధారణ ఐపీ68 రేటింగ్‌ను కూడా అందిస్తాయి. ఇతర బడ్జెట్ వాచ్‌లలో అందుబాటులో ఉంటుంది.. అంతేకాదు హృదయ స్పందన రేటు, ఎస్‌పీఓ2 స్థాయిలు, నిద్ర విధానాలు, ఒత్తిడి స్థాయిలు వంటి వివిధ ఆరోగ్య కీలకాలను మానిటరింగ్ చేయడంలో సాయపడతాయి..ఒకే ఛార్జ్‌పై ఏడు రోజుల వరకు బ్యాటరీ లైఫ్ అందించగలదు. ఈ డివైజ్‌లు ఎస్ఓఎస్ బ్లూటూత్ 5.3 కనెక్టివిటీని కూడా సపోర్ట్ చేస్తాయి.. ఇక ధర విషయానికొస్తే.. నాయిస్ కలర్ ఫిట్ ప్రో 5 ప్రారంభ ధర రూ. 3,999తో వస్తుంది. అయితే, నాయిస్ కలర్ ఫిట్ ప్రో 5 మ్యాక్స్ బేస్ వెర్షన్‌ల ధర రూ.4,999కు సొంతం చేసుకోవచ్చు. కంపెనీ ఎలైట్ ఎడిషన్‌లను వరుసగా రూ.4,999, రూ.5,999గా ప్రకటించింది.. అన్నీ ఈ కామర్స్ సైట్ లలో ఈ వాచ్ లభిస్తుంది..

బీట్‌రూట్ స్క్రబ్ పెదాల నలుపును ఇట్టే పోగొడుతుంది

శీతాకాలంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోతే చర్మం పొడిబారుతుంది. పెదవుల చుట్టూ బిగుతుగా మారి పగుళ్లు ఏర్పడతాయి. చలికాలంలో పెదాలు పగిలిపోవడమనేది సాధారణ సమస్య. పెదాలు సహజ రంగు కూడా కోల్పోతుంది. అది మరింత బాధను కలిగిస్తుంది. హానికరమైన సూర్య కిరణాలు, చెడు అలవాట్లు పెదవుల సహజ గులాబీ రంగును కోల్పోయేలా చేస్తుంది.

పెదవుల సంరక్షణ కోసం వాటిని క్రమం తప్పకుండా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుండాలి. వాటిని ఎల్లప్పుడు తేమగా ఉంచుకోవాలి. ముఖ్యంగా చలికాలంలో ఈ రెండు పనులు చేయకపోతే పెదవులు పగిలిపోతాయి. శీతాకాలంలో పెదవుల సంరక్షణలో బీట్‌రూట్‌ను ఉపయోగించవచ్చు. బీట్‌రూట్‌తో లిప్ స్క్రబ్, లిప్ బామ్ తయారు చేసుకోవచ్చు. బీట్‌రూట్ పెదాలను ఎక్స్‌ఫోలియేట్ చేసి తేమను పునరుద్ధరించడానికి, పెదవుల సహజ రంగును తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ రసంలో 1 చెంచా చక్కెర, కొబ్బరి నూనె వేసి కలుపుకోవాలి. దానిలో విటమిన్ ఇ క్యాప్సూల్ కూడా ఒకటి కలపవచ్చు. ఇలా తయారు చేసుకున్న బీట్‌రూట్ లిప్ స్క్రబ్‌ని పెదవులపై అప్లై చేయాలి. ఇది పెదవులపై పేరుకుపోయిన ట్యాన్‌ని శుభ్రపరుస్తుంది. అంతేకాదు పెదవుల నలుపు కూడా వదిలిపోతుంది. తర్వాత బీట్ రూప్ లిప్ బామ్‌ను పెదవులకు అప్లై చేయాలి. బీట్ రూప్ లిప్ బామ్ ఎలా తయారు చేసుకోవాలంటే.. బీస్‌వ్యాక్స్, కొబ్బరి నూనె, బాదం నూనె ఒక్కొక్క స్పూన్ చొప్పున తీసుకుని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో మరిగించాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో 1 చెంచా బీట్‌రూట్ రసం, 1-2 చుక్కల విటమిన్ ఇ నూనె కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చిన్న పాత్రలో పోసి ఫ్రిజ్‌లో ఉంచుకోవాలి. ఈ సహజమైన ఎరుపు రంగు పెదవుల డార్క్ లుక్‌ని తొలగించి, సహజమైన రోజీ గ్లోను తిరిగి తెస్తుంది. అలాగే, ఈ లిప్ బామ్ పెదాలను తేమగా కూడా ఉంచుతుంది.

రెడ్‌మి నుంచి మరో సెగ్మెంట్ ఫోన్ లాంచ్..

ప్రముఖ స్మార్ట్ ఫోన్ రెడ్‌మీ అదిరిపోయే ఫీచర్స్ తో మరో కొత్త స్మార్ట్ ఫోన్ ను మార్కెట్ లోకి తీసుకొని వచ్చింది.. రెడ్‌మి 13ఆర్ 5జీ ఫోన్ వచ్చేసింది. ఈ 5జీ ఫోన్ చైనాలో నిశ్శబ్దంగా లాంచ్ అయింది.. ఇటీవల భారత మార్కెట్ లో లాంచ్ అయిన రెడ్‌మి 13సీ 5జీతో ఫోన్ స్పెసిఫికేషన్‌లను షేర్ చేసింది.. 5జీ కనెక్టివిటీతో కూడిన బడ్జెట్ ఆఫర్, మీడియాటెక్ డైమెన్సిటీ 6100+ ఎస్ఓసీతో వస్తుంది. ఈ హ్యాండ్‌సెట్‌లో 5,000ఎంఎహెచ్ బ్యాటరీ ఉంది. రెడ్‌మి 13సీ 5జీ మోడల్ మాదిరిగానే కొత్త ఫోన్ కూడా 6.74-అంగుళాల హెచ్‌డీ ప్లస్ ఎల్‌సీడీ ప్యానెల్, 50ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరాను కలిగి ఉంది..

ఈ ఫోన్ 90హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.74-అంగుళాల హెచ్‌డీప్లస్ ఐపీఎస్ ఎల్‌సీడీ స్క్రీన్‌ను కలిగి ఉంది. గొరిల్లా గ్లాస్ ద్వారా ప్రొటెక్షన్ అందిస్తుంది. మాలి-జీ57 ఎంసీ2 జీపీయూ, 4జీబీ ఎల్‌పీడీడీఆర్4ఎక్స్ ర్యామ్, 128జీబీ యూఎఫ్ఎస్ 2.2 ఆన్‌బోర్డ్ స్టోరేజ్‌తో మీడియాటెక్ డైమెన్సిటీ 6100+ ఎస్ఓసీ ద్వారా ఫోన్ పవర్ అందిస్తుంది. ఆండ్రాయిడ్ 13-ఆధారిత ఎంఐయూఐ 14తో వస్తుంది.. ఇక కెమెరా విషయానికొస్తే.. సెల్ఫీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ అనే చెప్పాలి.. 50ఎంపీ ప్రైమరీ సెన్సార్, బ్యాక్ సైడ్ సెకండరీ కెమెరా ఉన్నాయి. డిస్‌ప్లే ఎగువన కేంద్రీకృత వాటర్‌డ్రాప్ నాచ్‌లో 5ఎంపీ ఫ్రంట్ కెమెరా సెన్సార్‌ను అందిస్తుంది.షావోమీ రెడ్‌మి 13ఆర్ 5జీలో 5,000ఎంఎహెచ్ బ్యాటరీని కలిగి ఉంది... ఈ ఫోన్ బరువు 192 గ్రాములు, 168ఎమ్ఎమ్x78ఎమ్ఎమ్ x 8.09ఎమ్ఎమ్ పరిమాణం ఉంటుంది. ఇంకా బోలెడు ఫీచర్స్ ఉన్నాయి.. ఇక ధర విషయానికొస్తే.. 4జీబీ + 128జీబీ వేరియంట్ స్టార్ రాక్ బ్లాక్, ఫాంటసీ పర్పుల్, వేవ్ వాటర్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. చైనాలో సీఎన్‌వై 999 (దాదాపు రూ. 11,700) వద్ద ఉంటుందని అంచనా..

మీ ఫోన్లో యాడ్స్ ఇబ్బంది పెడుతున్నాయా?

ఏదైన ముఖ్యమైన పనిలో ఉన్నప్పుడో లేదా .. ఏ మనీ చెల్లించేటప్పుడో ఇలా యాడ్ వస్తే, మనీ చెల్లించినా, చెల్లించనట్లు చూపిస్తే... దానంతటికీ కారణం ఆ యాడే అయితే.. దాని వల్ల మనం చాలా ఇబ్బంది పడతాం. Apple iPhone లో ప్రకటనలు ఎప్పుడూ కనిపించవు.. ఇలాంటి యాడ్స్ ను ఆఫ్ చేసుకొనే ఆప్షన్ కూడా ఉంది.. ఎలానో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..

★. ముందుగా ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి, ఆ తర్వాత గూగుల్‌పై ట్యాప్ చేయాలి.

★. ఇప్పుడు మీరు మీ గూగుల్ అకౌంట్‌ను నిర్వహించండి అనే దానిపై క్లిక్ చేయాలి.

★. మీరు ఆ ఆప్షన్‌ను నొక్కిన వెంటనే, మీకు డేటా మరియు గోప్యత ఆప్షన్ వస్తుంది.

★. అయితే అక్కడ మీరు కొంచెం కిందికి స్క్రోల్ చేసినప్పుడు, మీరు 'వ్యక్తిగతీకరించిన ప్రకటనలు' కనుగొంటారు. దీని దిగువన మీరు మీ యాక్టివిటీ లలో ఏవి ట్రాక్ అవుతున్నాయో. వాటి కారణంగానే మీకు యాడ్స్ వస్తుంటాయి.. వాటిని ఆఫ్ చెయ్యండి..

★. ఆ తర్వాత మీరు సెట్టింగ్‌ల కు వెళ్లి Googleపై నొక్కండి. ఆ తర్వాత Delete Advertising IDని ట్యాప్ చేసి డిలీట్ చేయండి. అంతే.. ఆ తర్వాత నుంచి మీ ఫోన్లో యాడ్స్ అస్సలు కనిపించవు.. ఈ ప్రాసెస్ అన్నీ ఫోన్లలో ఒకేలా ఉంటుంది.. ట్రై చేసి చూడండి..

ఈరోజుల్లో స్మార్ట్ ఫోన్స్ లేనివారు లేరు.. దాదాపు అందరు వాడుతున్నారు.. ఫోన్లోనే ముఖ్యమైన పనులు సులువుగా అవుతుండటంతో స్మార్ట్ మొబైల్స్ వినియోగం రోజు రోజుకు పెరిగిపోతుంది..
జనాల అవసరాలకు తగట్లే ఆయా కంపెనీలు కూడా సరికొత్త ఫీచర్స్ తో మొబైల్స్ ను మార్కెట్ లోకి వదులుతున్నారు.. ఇక విషయానికొస్తే.. ఇంటర్నెట్ ఆన్ లో ఉంటే చాలు యాడ్స్ వస్తూనే ఉంటాయి.. కొన్నిసార్లు విసుగు కూడా తెప్పిస్తాయి..

మ్యాజికల్ ఫేస్ ప్యాక్..!

పగటిపూట హడావిడి వల్ల మీ చర్మానికి తగిన జాగ్రత్తలు తీసుకోలేకపోతే, చింతించకండి, దీనికి పరిష్కారం ఉంది. రాత్రిపూట కూడా చర్మాన్ని రక్షించుకునేందుకు ఉపాయాలు ఉన్నాయి.
వాయు కాలుష్యం మన చర్మానికి చాలా హాని చేస్తుంది. చర్మం రంగు మసకబారడమే కాదు, మెరుపును కూడా కోల్పోతుంది. మీరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే ఇంట్లోనే లభించే కొన్ని రకాల పదార్థాలతో మీ చర్మాన్ని కాపాడుకోవచ్చు. మెరిసే నిగారింపును కూడా మీ సొంతం చేసుకోవచ్చు. అయితే, ఇందు కోసం మార్కెట్ అనేక రకాలైన కాస్మోటిక్స్ అందుబాటులో ఉన్నాయి. ఖరీదైన కెమికల్స్ ఆధారిత కాస్మోటిక్స్ వాడుతున్నట్లయితే, జాగ్రత్తగా ఉండండి...

చాలా రసాయనాలు కలిగి ఉన్న మార్కెట్ కాస్మోటిక్స్ మీ చర్మాన్ని కాసేపు మెరిసేలా చేయవచ్చు, కానీ, తరువాత మీ చర్మానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఆ సందర్భంగా నైట్ స్కిన్ కేర్ రోటిన్ లో భాగంగా.. మన కిచెన్‌లో లభించే కొన్ని వస్తువులను ఉపయోగించి తయారుచేసిన ఈ ఫేస్ ప్యాక్‌లో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ఫేస్ ప్యాక్ తయారు చేయడం, ఉపయోగించడం సులభం. దీన్ని సిద్ధం చేసుకోవడానికి కావలసిందల్లా కొద్దిగా పసుపు మరియు పాలు...!!
పసుపు: రోజంతా దుమ్ము మరియు ధూళికి గురికావడం వల్ల మీ చర్మం చాలా మురికిగా మారుతుంది. పసుపు మన ముఖంలోని మురికిని శుభ్రం చేయడమే కాకుండా బ్యాక్టీరియాను చంపుతుంది. ముఖాన్ని తక్షణమే కాంతివంతంగా మార్చేందుకు పసుపు సహాయపడుతుంది. అందుకే పెళ్లికి ముందు వధువుకు పసుపు రాస్తారు. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మన చర్మాన్ని శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది మచ్చలను తొలగించడంలో మరియు మొటిమలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అయితే పసుపును మీ ముఖంపై 10 లేదా 15 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్త వహించండి. మీకు ఏవైనా చర్మ సమస్యలు ఎదురైతే వెంటనే ప్యాక్‌ని కడిగేయండి.

పచ్చి పాలు: పచ్చి పాలు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది ముఖాన్ని కాంతివంతం చేస్తుంది. మచ్చలను తగ్గిస్తుంది. పాలు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది. అలాగే మొటిమలకు కూడా పచ్చి పాలు చక్కటి పరిష్కారం అవుతుంది. పచ్చిపాలతో ఫేస్ ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలి.
మీకు కావలసిన పదార్థాలు..
– పచ్చి పాలు – 4 స్పూన్లు
– పసుపు – 1 tsp
ముందుగా ఒక గిన్నెలో రెండు పదార్థాలను బాగా కలపాలి. తర్వాత మీ ముఖం మరియు మెడపై బాగా అప్లై చేయండి. అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఉదయాన్నే ముఖంలో పెద్ద మార్పు కనిపిస్తుంది...

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం నిఘా

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
– స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఈవీఎంలను భద్రపరిచిన అధికారులు
– ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా

ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో: ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే కరీంనగర్, చొప్పదండి మానకొండూర్, హుజురాబాద్ హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కళాశాలకు సోమవారం అర్ధరాత్రి వరకు చేరుకున్నాయి. పటిష్టమైన భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో అధికారులు ఈవీఎంలను తరలించారు. మంగళవారం ఉదయం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు. స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పరిశీలించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేరు వేరు స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. రూమ్ లకు సిబ్బంది తాళాలు వేసి సీల్ వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా నిరంతరం నిఘా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు రామ్మూర్తి, ఏసీపీలు సతీష్ బాబు శ్రీనివాస్ జీ, రాజకీయ పార్టీల నాయకులు సత్తినేని శ్రీనివాస్, మడుపు మోహన్, ఎస్కే సిరాజ్ హుస్సేన్, కొమురయ్య, బండ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి

– పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి,) మే -14: స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు ప్రక్రియను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మంథని, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు జే. అరుణశ్రీ, దివాకర, బి. గంగయ్య, వి.హనుమా నాయక్, ఏ.సి.పి.లు, సి.ఐలు, మంథని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామం దన్వాడలో శ్రీదత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం లో పాల్గొనడానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కరీంనగర్ మీదుగా మంథని వెళ్తున్న క్రమంలో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బైపాస్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బొబ్బిలి విక్టర్,కుర్ర పోచయ్య,పొరండ్ల రమేష్,దిలీప్ కుమార్,నాగుల సతీష్,కొట్టే ప్రభాకర్,దీకొండ శేఖర్,ఖలీల్,సతీష్ రావు,కూడలి శిరీష్,ఉప్పరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు

– పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -14: మే 13న సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 57 వేల 192 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 83 వేల 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని 71.34 శాతం ఓటింగ్ నమోదు అయిందని, అలాగే రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 19 వేల 723 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 35 వేల 330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 61.59 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 39 వేల 699 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 67 వేల 750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98 శాతం పోలింగ్ నమోదు అయిందని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 2 లక్షల 30 వేల 786 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 258 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, 73.34 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక లక్షా 93 వేల 778 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 32 వేల 787 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 68.53 శాతం , బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక లక్షా 76 వేల 514 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 25 వేల 255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.96 శాతం, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 78 వేల 738 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 60.84 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు ఉండగా, సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో 10 లక్షల 83 వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87 శాతం పోలింగ్ నమోదైందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన స్వర్ణోత్సవ వేడుకలు

● మూడు రోజులపాటు ఉత్సవాలు ● దేశంలో 731 కెవికె కేంద్రాలు
● తెలంగాణలో అందనంగా 15 కెవికెలు
● కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా వెంకటేశ్వర్ రావు

జమ్మికుంట, మే14(ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం లో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి..దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని 21 మార్చి1974న ఏర్పాటు చేశారని జమ్మికుంట కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా వెంకటేశ్వర్ రావు తెలిపారు..50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున కర్టెన్ రేజర్ ప్రోగ్రాం ద్వారా పాండిచ్చేరిలో ఈ స్వర్ణోత్సవాలు ప్రారంభిం జరిగిందని అన్నారు.. జమ్మికుంట పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్ర స్వర్ణోత్సవ వేడుకలు మూడు రోజులు14,15,16 తేదీలలో నిర్వహించారు.. ఈ సందర్భంగా కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలోని రైతులు ఆర్థిక స్థిరత్వాన్ని ఏర్పరుచుకునే విధంగా వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలతో స్వచ్ఛంద సంస్థలలో కలిసి కెవికెలు పనిచేస్తూ రైతులకి, గ్రామీణ యువతీ, యువకులకు వ్యవసాయంలో మార్పులని వివిధ సాంకేతికతలపై అవగాహన కల్పిస్తూ, స్వయం ఉపాధి పొందే మార్గాలను సూచిస్తూ ముందుకు సాగుతున్నాయని , దేశ వ్యాప్తంగా మొత్తం 731 కేవికే లు పనిచేస్తున్నాయని అన్నారు.. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న 16 కెవికె లకు అదనంగా నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో కూడా మరొక 15 కెవికె లను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇచ్చిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో విశ్రాంత విస్తరణ సహాయ సంచాలకులు డా.చేరాలు మాట్లాడుతూ రైతులకు పరిశోధన సంస్థల వారధి గా ఉంటూ రైతుల బాగోగుల అర్థం చేసుకుని వారికోసం ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకోసం కెవికె లు అహర్నిశలు పనిచేస్తున్నాయని, వివిధ సలహాల కోసం, సమాచారం కోసం రైతులు కెవికె ను సందర్శించాలని, వ్యవసాయంలో వచ్చే సమస్యలకు పరిష్కారం తెలుసుకోవాలని తెలిపారు...ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, కెవికె శాస్తవేత్తలు, జమ్మికుంట ఎఫ్ పి ఓ రైతులు 90 వరకు హాజరయ్యారు..

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పై ఈసీకి పిర్యాదు

కరీంనగర్, మే 14, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పై కార్పొరేటర్ ఆకుల పద్మ మంగళవారం ఈసీకి పిర్యాదు చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ తెలంగాణ రాష్ట్ర డీజీపీకి మెమో జారీ చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మోహంటీ కమిషనరేట్ పరిధిలో ఎకనామిక్ ఆఫెన్స్ వింగ్ ని స్థాపించి, ప్రతీ సోమవారం తానే స్వయంగా కంప్లైంట్స్ తీసుకుంటూ ఉండగా, ఈ వింగ్ లో ఎక్కువగా భూ వివాదాలకు సంబంధించినవే ఉన్నాయని, ఇలా కొన్ని వేల కంప్లైంట్స్ వచ్చినప్పటికీ, కేవలం రాజకీయ నాయకుల ఇన్వాల్వమెంట్ ఉన్న వాటినే ఎక్కువగా టార్గెట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని పద్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మార్చి 26న నా భర్త మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి తన క్యాడర్ ను సమాయత్తం చేస్తున్న సమయంలో అదే వింగ్ లో పనిచేస్తున్న ఒక మహిళా ఏసీపీ అధికారిని ఒక భూమి సెటిల్మెంట్ విషయంలో నా భర్త లొంగని కారణంగా పోలీసులు తనపై అక్రమంగా కేసులు పెట్టీ అరెస్ట్ చేసి జైల్ కు పంపించారని తెలిపారు. ఆ కేసులో నా భర్త ఎలాంటి నకిలీ పత్రాలు సృష్టించి గాని, లేక ఒకే భూమిని ఇరువురికి డబుల్ రిజిస్ట్రేషన్ చేసి గానీ, ఎవ్వరినీ మోసం చేయలేదని అన్నారు. కావాలని అతడిని టార్గెట్ చేసి 11 నెలల క్రితం నమోదు అయిన ఎఫ్ఐఆర్ ను తిరిగి ఆల్టర్ చేసి అప్పటికే ఉన్న సెక్షన్లకు అదనంగా ఫోర్జరీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్స్ పెట్టీ అరెస్ట్ చేసి, సమాజంలో కులంపెరుతో అణచి వేయబడిన వారికి రక్షణ కోసం రాజ్యాంగంలోని విలువైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ లాంటి సెక్షనలను పోలీసులు తమ ఇష్టానికి వాడుకుంటూ వాటిని నిర్వీయం చేస్తున్నారని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న సమయంలో కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎకనామిక్స్ అఫెన్స్ వింగ్ రాజకీయ నాయకుల అరెస్ట్ పేరుతో తమ వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకుంటూ జిల్లాలో రాజకీయ వాతావరణాన్ని ప్రభావితం చేశారని, ఇలా ఎన్నో అక్రమ కేసులు పెట్టినప్పటికీ ఈ ఒక్క కేసు పూర్వాపరాలు పరిశీలించి, మాకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్స్ కమీషనర్ ను పిర్యాదులో కోరారు. దీనిపై రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ ఈ విషయంపై కరీంనగర్ కమిషరేట్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర డీజీపీకీ మెమో జారీ చేసారు. త్వరలో మాకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి, ప్రజాపాలనలో పోలీసులు తప్పుడు కేసులతో మరెవరికీ అన్యాయం చేయకుండా చూడాలని పద్మ కోరారు.

కరీంనగర్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ దే

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు
– ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

కరీంనగర్, మే 14, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు 20-20 మ్యాచ్ ల ఉన్నాయని, ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. బండి సంజయ్ ఎన్ని డ్రామాలు చేసిన విజయం కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయడం జరిగిందన్నారు. నాకు టికెట్ కేటాయించే సమయానికి సమయం చాలా తక్కువగా ఉండే,15 రోజులలో రోడ్ షోల ద్వారా కార్నర్, మీటింగ్ల ద్వారా సుమారు 15 లక్షల మందిని కలవడం జరిగిందన్నారు. హుజురాబాద్, సిరిసిల్లలో జరిగిన రేవంత్ రెడ్డి జనం జాతర సభలు విజయవంతం అయినప్పటికీని, కరీంనగర్లో చేపట్టిన జన జాతర సభకు ప్రకృతి అనుకూలించక రేవంత్ రెడ్డి రాలేకపోవడం జరిగిందన్నారు. 70 వేల మందితో చరిత్రలో నిలిచిపోయే విధంగా కరీంనగర్లో రోడ్ షో చేపట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుక వెళ్లడంలో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. నాకు ఓటు వేసిన ఓటర్ మహాశయులకు, పార్టీ క్యాడర్ కు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కోడూరు సత్యనారాయణగౌడ్, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి ,నడిపెల్లి అశోక్ రావు , నరసింగరావు, శ్రావణ్ నాయక్, దిండిగాల మధు, చింతల కిషన్, భాస్కర్ నాయక్, కుంభాల రాజ్ కుమార్, ఎస్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పత్రాల పరిశీలన

– పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -14: లోక్ సభ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవీఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ లకు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి జే. అరుణశ్రీ, దివాకర, వి.హనుమా నాయక్, బి.గంగయ్య, చంద్రకళ, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ప్రశాంతంగా ఎన్నికలు

– పోలింగ్ 72.54 శాతం నమోదు
– గతంలో కంటే 3.24 పోలింగ్ శాతం అధికం
– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
– ఎస్ఆర్ఆర్ కాలేజ్ లో పోలింగ్ ప్రక్రియ పై సమీక్ష
– ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా హాజరు

కరీంనగర్, మే 14, (ప్రజాజ్యోతి): అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ అంతా స్మూత్ గా నిబంధనల ప్రకారం సాగిందని తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, అధికారి అమిత్ కటారియా పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియపై సమీక్ష, స్క్రూటినీ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ, ఈవీఎంల అంశంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. ఎలాంటి అనుమానాలు ఉన్న తాము నివృత్తి చేస్తామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి కావడం సంతోషం కలిగిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 72 54 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈసారి 3.24 పోలింగ్ శాతం అధికంగా నమోదయిందని చెప్పారు. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం వల్లే ఈసారి కొంత పోలింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజ కవర్గంలో మొత్తం ఓటర్లు 3,67,353 మంది ఓటర్లు ఉండగా 2,22,296 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారని, పోలింగ్ శాతం 60.51 నమోదయిందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో 2,33,546 మంది ఓటర్లు ఉండగా, 1,76,001 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 75.36 నమోదయిందని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో 2,26,188 మంది ఓటర్లు ఉండగా, 1,68,373 మంది ఓటు హక్కు వినియోగించుకున్నా రని, 74.44 పోలింగ్ శాతం నమోదయిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,46,547 మంది ఓటర్లు ఉండగా, 1,85,573 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారని 75.27 పోలింగ్ శాతం నమోదు అయిందని చెప్పారు. మానకొండూర్ నియోజకవర్గంలో 2,25,386 మంది ఓటర్లు ఉండగా 1,75,228 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 77.75 శాతం పోలింగ్ నమోదయిందని వివరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 2,50,429 మంది ఓటర్లు ఉండగా 1,84,858 మంది ఓటు హక్కు వినియోగించుకున్నా రని 73.82 శాతం పోలింగ్ నమోదయిందని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 2,47,701 మంది ఓటర్లు ఉండగా 1,91,361 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 77.25 పోలింగ్ శాతం నమోదు అయిందని వివరించారు. పార్లమెంటు పరిధిలో చూసుకుంటే మొత్తం పోలింగ్ శాతం 72.54 నమోదయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో చూసుకుంటే మానకొండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 77.75 పోలింగ్ శాతం నమోదయిందని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గంలో గతంలో కంటే ఈసారి కొంతవరకు పోలింగ్ శాతం పెరిగిందని వివరించారు. పోలింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ఎక్కడా ఎలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. ఇది అందరి సహకారం వల్లే సాధ్యమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది ప్రజలు రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా అధికారులు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, రాజకీయ పార్టీల నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, రాజేందర్ రావ్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంగళ వారం సన్మానించారు. మంత్రి శ్రీధర్ బాబు స్వంత గ్రామమైన కాటారం మండలం ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ప్రజలమూడు దశాబ్దాల కల నెరవేరేనా!

హామీలకే పరిమితమైన రోడ్డు నిర్మాణం

చర్ల, మే 14, ప్రజాజ్యోతి :
చర్ల మండలంలో మేజర్ పంచాయతీ గ్రామంలో అంబేద్కర్ నగర్ కాలనీ నుండి లక్ష్మీ కాలనీ వెళ్ళు దారిలో గత రెండు దశాబ్దాల క్రితం పనికి ఆహార పథకం ద్వారా టిడిపి ప్రభుత్వం హయాంలో అప్పటి అధికారులు చోరవతోపనికి ఆహార పథకం ద్వారా రోడ్డు వేయడం జరిగింది. ఈ రోడ్డును కొంతమంది పట్టా భూమి అని ఆక్రమించుకోనీ, మధ్యలో రోడ్డు ని ,లేకుండా చేయడం

జరిగిందన్నారు. స్థానిక ప్రజల డిమాండ్ తో వారు కూడా రోడ్డు వేయడానికి ముందుకు వచ్చినా కూడా, స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు , పట్టించుకున్న దాఖలా లేదు. ఈ రోడ్డు వేయడం ద్వారాప్రభుత్వ ఎస్సీ హాస్టల్ ,ఎస్టి హాస్టల్, కస్తూరిబా పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు , వెళ్ళు విద్యార్థిని విద్యార్థులకు గాని, ప్రజలగాని ఎంతో ఉపయోగకరమని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ రోడ్డు వేయడం వల్ల ఆదివారం సంతకి నాయకుల కాలనీ, లక్ష్మీ కాలనీ, దేవానగరం, దోసిల్లపల్లి, పెద్దమిడిసిలేరు, చిన్న మిడిసిలేరు, తిప్పాపురం గీసరెల్లి, బత్తినపల్లి గ్రామాలకు చర్ల దగ్గరగా ఉంటుందని, పక్క రాష్ట్రమైన ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి అధికంగా సంతకి ఆదివాసి జనాభా వచ్చేవారని తెలిపారు. ఎంతో మందికి ఉపయోగపడే ఈ రోడ్డు ఎన్నో గ్రామాలని కలుపుతున్న రోడ్డును, కొన్ని వందల మంది నడిచే రోడ్డును,ఎన్నికల సమయంలో హామీకే పరిమిత అవుతున్న ఈ రోడ్డుకి ,మోక్షం కల్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పునః ప్రారంభమైన సీస "రాముడి" అక్రమ మద్యం దందా

- ఎన్నికల కోడ్ ముగియడంతో బార్ల తెలుసుకున్న బెల్ట్ షాపులు
- ఎన్నికల వేళ ఒక్క కేసు కూడా నమోదు చేయని ఆప్కారి శాఖ ?

పార్లమెంట్ ఎన్నికలు పూర్తవడంతో భద్రాచలం పట్టణంతోపాటు నియోజకవర్గంలో మండల కేంద్రాలతో పాటు వివిధ మారుమూల గ్రామాల్లో బెల్ట్ షాపులు యధావిధిగా తెరుచుకున్నాయి. నిన్నటి వరకు ఎన్నికల నిబంధనలు ఉండటంతో సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోయినా, ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు పోలీస్ శాఖ అక్రమ మద్యం విక్రయిస్తున్న పలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. దీంతో బెంబేలెత్తిపోయిన బెల్టు షాపుల నిర్వాహకులు వారి దందాకు తాత్కాలిక విరామం ఇచ్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఈ దందాని ఆపరేట్ చేస్తుంది సీస రాముడు అని అందరికీ తెలిసిన విషయమే. పోలీసులు ఫ్లయింగ్ స్క్వాడ్అ ధికారులు అక్రమ మద్యం నిల్వ చేసిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టి దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో సీతారాముడు భద్రాచలంలో ఉన్న మద్యాన్ని ఆంధ్ర మరియు చత్తీస్గడ్ ప్రాంతాలకు తరలించినట్లు తెలిసింది. ఎన్నికలు ముగియడంతో మళ్లీ అదే మద్యాన్ని కల్తీ చేసి, అధిక రేట్లకు బెల్టు షాపులకు విక్రయిస్తూ తన దందాన్ని కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు.

ఎన్నికల వేళ ఒక్క కేసు కూడా నమోదు చేయని ఆప్కారి శాఖ ?

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేసిన దాడులు దాడుల్లో 1,20,000 విలువచేసే 183 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయగా,ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల ద్వారా 57 వేల అక్రమ మద్యాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.కాగా సంబంధిత శాఖ అధికారులు మాత్రం అక్రమ మద్యాన్ని నిరోధించిన దాఖలాలు ఎక్కడా లేవని విమర్శలు లేవనెత్తుతున్నాయి. అక్కడక్కడ అరకొర కేసులు తప్ప, గుడుంబా స్థావరాలు పై చిన్నపాటి దాడులు చేయడం తప్ప బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు అని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా 'సీసా' రాముడు ఇచ్చే తాయిలాల మత్తులో పడ్డ కొంతమంది అధికారుల అవినీతి వలన పవిత్ర పుణ్యక్షేత్రం గా ఉన్న భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కల్తీ మద్యం దందా జోరుగా కొనసాగుతున్నట్లు సమాచారం.

ఛత్తీస్ఘడ్‌లో 30 మంది మావోయిస్టులు లొంగుబాటు

లొంగిపోయిన 9 మంది మావోయిస్టులు లపై 39 లక్షలు రివార్డు -

భద్రాచలం , మే 14, ప్రజాజ్యోతి :
ఛత్తీస్ఘడ్‌లో బీజాపూర్ జిల్లాలో వివిధ మావోయిస్టు పార్టీకు చెందిన వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న 30 మంది మావోయిస్టులు పోలిసులు ముందు

లొంగిపోయారు. మావోయిస్టుల బావజాలంతో ఆగ్రహానికి గురై ఛత్తీస్ఘడ్ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావస చర్యలకు ప్రభావితమై లొంగిపోయినట్లు మావోయిస్టులు తెలిపారు. లొంగిపోయిన మిలటరీ కంపెనీ నంబర్ 02కి చెందిన పీపీసీఎం, ప్లాటూన్ నంబర్ 32 పీపీఎస్ఎం, పీఎల్‌జీఏ బెటాలియన్ నంబర్ 01, ప్లాటూన్ నంబర్ 04 సభ్యులు, జనతానార్ సర్కార్ ప్రెసిడెంట్, డీఏకేఎంఎస్ ప్రెసిడెంట్ సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

లొంగిపోయిన 9 మంది మావోయిస్టులపై రూ.39.00 లక్షల రివార్డు ఉంది. 2024లో ఇప్పటి వరకు 180 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, 76 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు.బీజాపూర్ డీఐజీ ఎస్‌కె మిశ్రా, ఎస్పీ జితేంద్రకుమార్ యాద్, తో ఇతర పోలీసు అధికారులు ముందు మావోయిస్టులు లొంగిపోయారు.

నిఘా నేత్రాన్ని ఆపిందేవరూ..?

- -11 రోజులుగా ఆగిపోయిన సిసి కెమెరాలు..
- -సింగరేణి ఓ విభాగంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం...?
- -అసలు సూత్రదారులు, పాత్రదారులు ఎవరో...
- -అధికారులకు దృష్టిలో ఉందా.. లేదా...?
- -కెమెరాలు పని చేయకుండా చేసేందేవరో..!
- -ఎవరిని కాపాడేందుకు ఈ తాపత్రయం..!
- -డేటాను మాయం చేసేందుకు యత్నమా
- -అధికారులు జర దృష్టి సారించరూ..

ఇల్లందు, మే 14, ప్రజాజ్యోతి:
సిసి కెమెరాల వల్ల ఎలాంటి సంఘటనలు జరిగిన అవి ఆధారంగా ఉంటాయి. కానీ అలాంటి సిసి కెమెరాలను ఆగిపోయేలా చేసిన వారు ఎవరనేది అర్థం కానీ పరిస్థితి. సింగరేణి సంస్థలో ప్రతి విభాగంలో తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం సహజమే. అవి ఒక్క నిమిషం ఆగిపోతేనే అధికారులు ఎందుకు ఆగిపోయాయో ఆగమేఘాల మీద విచారణ చేయడం జరుగుతుంది. పైగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కానీ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని ఓ విభాగంలో సుమారుగా 11 రోజుల పాటు సిసి కెమెరాలు పని చేయలేదంటే ఎవరైన నమ్ముతారా... అవును మీరు విన్నది నిజమేననేది వాస్తవం. గత నెల 23 నుంచి ఈ నెల 3 వరకు ఆ విభాగంలో సిసి కెమెరాలు ఎందుకు ఆగిపోయాయో ఆ విభాగానికి బాధ్యత వహిస్తున్న వారికి, ఏరియాలోని అధికారులకే తెలియాలి. అయినా కానీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి విచారణ నిర్వహించకుండా ఉండడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సిసి కెమెరాలు ఆగిన ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం. అయితే ఆ విభాగంలో తప్పిదాలు జరగడం వల్ల వాటి నుంచి ఎవరినైనా తప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పక్కా సమాచారం. ఆ విభాగంలో పని చేసే సిబ్బందే ఆ తప్పిదాలకు పరోక్షంగా సహకారం ఇవ్వడం జరిగిందనే ఆపవాదు లేకపోలేదు. ఒకరిని కాపాడేందుకు మరొకరిని బలి చేసేందుకు ఆ విభాగం బాధ్యులు సిద్ధమైనట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆ సమయంలో సిసి కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాలను తొలగించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

అసలు ఆ విభాగంలో సుమారుగా 11 రోజులు ఎందుకు సిసి కెమెరాలు పని చేయలేదో పూర్తి స్థాయిలో అధికారులు విచారణ నిర్వహిస్తే మరెన్నో నిజాలు బహిర్గతం కావడం ఖాయం. సిసి కెమెరాలు ఆగిపోవడానికి, అందులో ఉన్న డేటాను తొలగించాల్సిన అవసరం ఎవరికి ఉందో అర్థం కానీ పరిస్థితి. ఒకరి స్వలాభం కోసం చేసిన తప్పును కప్పిబుచ్చేందుకు ఆ విభాగం ఎందుకు ఇంతలా కష్టపడుతున్నారో తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా ఇల్లందు ఏరియా ఉన్నతాధికారులు చొరవ చూపి అసలు ఆ విభాగంలో సుమారుగా 11 సిసి కెమెరాలు ఎందుకు ఆగిపోయాయో, అసలు ఆ విభాగంలో ఎలాంటి తప్పిదాలు జరిగాయో.. అసలు సూత్రదారులు ఎవరు... వారికీ ప్రత్యక్షంగా సహకరించిన పాత్ర దారులు ఎవరనేది పూర్తి స్థాయిలో విచారణ నిర్వహిస్తే వాస్తవాలు బయటకు రావడం మాత్రం నిజం. ఆ దిశగా అధికారులు ముందుకు వెళ్తారా అనేది తెలియాల్సి ఉంది. ఒకవేళ విచారణ నిర్వహించి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా అనే దానిపై స్పష్టత రావాల్సి అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇండియా కూటమిదే అధికారం

ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి రఘురాం రెడ్డి అత్యధిక మెజార్టీ రావడం ఖాయం
తెలంగాణలో లోక్ సభ స్థానాలు 12 గెలవబోతున్నాము
వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

వైరా, మే 14 (ప్రజా జ్యోతి): ఇండియా కూటమి బలపరిచిన ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి కి ఓటు వేసి సహకరించిన

ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దేశంలో నాలుగు దఫాలుగా ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలు చూస్తుంటే విశ్లేషకులు సర్వేలన్నీ ఇండియా కూటమిదే అధికారమని చెప్తున్నాయి. వివిధ పార్టీ వర్గాలు ప్రొఫెసర్స్, నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర, మరియు భారత్ జోడో న్యాయ యాత్ర లాంటివి దేశం మొత్తం తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలను చైతన్యం చెయ్యడంలో విజయం సాధించారు. పాదయాత్ర యొక్క ఫలితం వచ్చే నెల 4 వ తారీఖున తెలుస్తుంది దేశ సంపదను ప్రజలకు ఎలా పంచలో కాంగ్రెస్ పార్టీ కి రాహుల్ గాంధీ కి తెలుసు అన్నారు. ఇండియా కూటమిని అధికారంలోకి తేవడం కోసం కష్టపడిన మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ రేపు ప్రధానమంత్రి కాబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, నాయకులు వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా నియోజకవర్గంలో ఉన్న మండల అధ్యక్షులు ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మలోత్ మంగిలాల్ నాయక్, రాంపూడి రోశయ్య, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, గొల్లపూడి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, మోరంపూడి బాబు, బిడికె వెంకటరత్నం, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావురి శబరినాథ్, గుడిపూడి సురేష్, షేక్ జానీ, చప్పిడి వెంకటేశ్వర్లు, షేక్ అఫ్జల్, షేక్ అన్వర్, పమ్మి వెంకయ్య, దురిశెట్టి నరసింహారావు, షేక్ ఖమ్మం వీరా, రాచర్ల శీను, బండారు నాగరాజు, సత్తెనపల్లి నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాల ను స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు ప్రక్రియ పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి.
ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోట్లే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఇవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని తెలిపారు. ఇవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్డ్, స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24%ఇ%7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూం కు అన్ని వైపులా సిసికెమెరాలు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాల ఫుటేజ్ లు చూడడానికి టెలివిజన్ లు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్ లో సిసికెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్ రూం ల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో

పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ సాధారణ ఎన్నికల పత్రాల పరిశీలన పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి.
లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి,

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోట్లేతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఇవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ కు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, అధికారులు, అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు : ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, మే 14, ప్రజా జ్యోతి
గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాలలో పదవ తరగతి సి బి ఎస్ ఇ విడుదలైన ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 13 న విడుదలైన సి బి ఎస్ ఇ పదవ తరగతి ఫలితాలలో 415 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 413 మంది ఉత్తీర్ణు లైనారని, 08 విద్యాలయాలలో(ఖమ్మం-01%ఉ% భద్రాద్రి కొత్తగూడెం-07) 06 విద్యాలయాలలో (ఇ ఎమ్ ఆర్ ఎస్, గండుగులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, టేకులపల్లి, గుండాల) 100% ఉత్తీర్ణత సాధించారని ఆయన అన్నారు. ఇ ఎమ్ ఆర్ ఎస్, సింగరేణి విద్యార్థి భూక్య రామ్ చరణ్-447/500 ఉత్తీర్ణత సాధించారు. అట్టి విద్యాలయాలలో మొదటిసారిగా సి బి ఎస్ ఇ సిలబస్ నందు పదవ తరగతి ఫలితాలలో విద్యార్థినిలు మంచి మార్కులు సాధించినందుకు గాను మరియు 100% ఉత్తీర్ణత సాధించిన విద్యాలయాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బందిని వెంకటేశ్వరరాజు ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ ప్రత్యేకంగా అభినందించారు.

నూరు శాతం ఫలితాలు సాధించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు

చర్ల , మే14, ప్రజాజ్యోతి :
చర్ల మండల కేంద్రంలో సిబి ఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో చర్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు 43 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని ,విద్యార్థుల అందరిని ఆర్ .సి .ఓ. వెంకటేశ్వర రాజు, ప్రిన్సిపాల్ ఎం. శకుంతల, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రథమ స్థానంలో కే .వర్షిత, ద్వితీయ స్థానంలో బి .సతీష్ నాయక్, తృతీయ స్థానంలో జి .అమృత, ఉత్తీర్ణును సాధించారని అభినందించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం 18.05.2024 తేదీ వరకు పొడిగించడం జరిగిందని, విద్యార్థినీ, విద్యార్థులు అప్లికేషన్ సమర్పించుకోవచ్చని పత్రికా ప్రకటనలో ఆర్ .సి. ఓ. వెంకటేశ్వర రాజు, చర్ల ఈఎం ఆర్.ఎస్ ప్రిన్సిపాల్ ఎం .శకుంతల తెలియజేశారు.

సోందుమియా మృతదేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

ముదిగొండ మే 14(ప్రజా జ్యోతి)
సిపిఎం నాయకులు మండల కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ సొందుమియా (55)

అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా అన్ ఓ నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్,మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,వైస్ ఎంపీపీ మంకెన దామోదర్ సోందుమియా మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు మృతుడు సొందుమియాకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మందరపు వెంకన్న,వేల్పుల భద్రయ్య,మద్దినేని దశరథ రామయ్య,యం0ద్రపల్లి రవికుమార్,నెమిలి సైదులు, పుచ్చకాయ లక్ష్మయ్య,బట్టు రాజు,మెట్టెల సతీష్,ఇరుకు నాగేశ్వరరావు,యం0ద్రాతి సీతయ్య,మందరపు పద్మ కాంచాని లింగయ్య వేల్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మీ అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటా!

-ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి

ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి.
ఖమ్మం పార్లమెంటు స్థానంలో ఓటరు చైతన్యం స్పష్టమైందని, తెలంగాణలోని 17 స్థానాల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 75.19 శాతం ఓట్లతో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్రంలోనే మేటిగా నిలవడం గొప్ప పరిణామం. ఈ "ఓట్ల సునామీ" సృష్టించిన సరికొత్త చరిత్రలో "నేను సైతం" భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి, పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మట్టా రాగమయి కి, వైరా శాసనసభ్యులు శ్రీ రామదాసు నాయక్ కి, అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ కి, కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు కి, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా ను

అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ నాకు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ %వి% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారాన్ని మరువలేను అన్నారు. పార్టీపై ప్రేమతో, నాపై అభిమానంతో బహిర్గతం అవ్వకుండా నాకు వెన్నుదన్నుగా నిలిచిన అజ్ఞాత కార్యకర్తలకు సైతం రుణ పడి ఉంటా నని. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మీరు నాపై కురిపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ నా గుండెల్లో దాచుకుంటాను. ఈ ఎన్నికల సాక్షిగా మీతో పెనవేసుకున్న ఆ బంధాన్ని, అనుబంధాన్ని జీవిత కాలం కొనసాగిస్తానని మాటిస్తున్నానని వారు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

– షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

నందిగామ, మే 14(ప్రజాజ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, బ్లాక్ కాంగ్రెస్ తదితర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

తాగునీటి సమస్య కు పరిష్కారం

దోమ మే 14 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని గాలి పోచమ్మ కాలనీలో ఈరోజు ఉదయం కాలనీ వాసులు గత కొన్ని రోజుల నుండి వాటర్ రావడం లేదని సమస్య చెప్పగా తక్షణమే అక్కడికి పంచాయతీ కార్యదర్శి,మిషన్ భగీరథ డిప్యూటీ ఏఈ అక్కడికి చేరుకొని సమస్య ను తెలుసుకొని కాలనీ ప్రజలకు అవసరం ఉన్న సింగల్ పేస్

మోటర్ ను బిగించి సమస్య ను పరిష్కరించడం జరిగింది.
కాలనీ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం జరుగుతుంది.కానీ బోరు బావి నీళ్లు త్రాగడం కోసం కావాలి అని ఆందోళన చేయగా అట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ కార్యదర్శి సమస్యని పరిష్కరించడం జరిగింది.దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యకం చేశారు.అలాగే ఇందుకు సహకరించిన అధికారులకు గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా మిషన్ భగీరథ వాటర్ కూడా స్వచ్ఛమైనదని ప్రజలు ప్రతి ఒక్కరు కూడా త్రాగాలనీ ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని వారికి అవగాహన కలిగించడం జరిగింది.

ఆర్థిక సాయం అందజేత

దేవరకద్ర, మే14 (ప్రజా జ్యోతి). అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మునగాల జక్కరయ్య అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున

మృతి చెందారు. విషయం తెలుసుకున్న. పదవ తరగతి (1990 బ్యాచ్) మిత్రులు జకరయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెంచె చంద్రశేఖర్, దానియేలు, డీలర్ లక్ష్మీ నరసింహ్మ, కే.బి. సత్యం, నేతాజీ రమేష్, యోహెూన్, రాజు గౌడ్, శివదేవా చారి, శ్రీనివాస్ రెడ్డి, అచ్యుతా రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

భగీరథుడు అందరికీ ఆదర్శప్రాయుడు

- వనపర్తి పట్టణంలో ఘనంగా భగీరథుని జయంతి వేడుకలు.
- వేడుకల్లో పాల్గొన్న వనపర్తిహెూమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మే 14 (ప్రజా జ్యోతి):
దివి నుంచి భూమికి గంగను తీసుకువచ్చిన భగీరథుడు అందరికీ ఆదర్శప్రాయుడని వనపర్తి ఎమ్మెల్యేహెూడి మేఘారెడ్డి అన్నారు. భగీరథుడి జయంతి సందర్భంగాహెూంగళవారం సాగర సంఘం ఆధ్వర్యంలోహెూనపర్తి పట్టణంలోని మర్రికుంటలోహెూర్పాటు చేసిన జయంతి వేడుకలలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొనిహెూభగీరథ విగ్రహానికి ఆయన పూలమాలాలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం సభ్యులు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దేశంలో ప్రాంతీయ పార్టీలే మేవా

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు.

రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷–డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డీజీల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు.

ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బలి పశువును చేశారు

- బీజేపీతో కుమ్మక్కై బిఆర్ఎస్ లోపాయికార ఒప్పందం
- స్థానిక నాయకులు కడుపులో కత్తెర్లు నోట్లో చక్కెర్లు పెట్టుకొని విషం కక్కుతున్నారు
- కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సిపిఎం, సిపిఐ సహకారం మరువలేం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి

వనపర్తి టౌన్, మే 14 (ప్రజా జ్యోతి):
పార్లమెంట్ ఎన్నికలకు జరిగిన పోరులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు బలిపశువును చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నంది

హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో నియంత పాలనను అంతం చేయడం కోసం సేవ్ వనపర్తి నినాదంతో ప్రజలను చైతన్యం చేశామని, పార్లమెంటు ఎన్నికల్లోను అదే స్ఫూర్తితో ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఊహకందని తీర్పు ఇవ్వనున్నారని తెలిపారు. పార్టీని, మల్లు రవిని ఆదరించిన ఓటరు దేవుళ్ళందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు సిపిఎం, సిపిఐ నాయకులు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ సహకారం అందించి ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను నేరుగా గుడ్ మార్నింగ్ వనపర్తి పేరుతో ప్రతి ఇంటిని కలవడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్లు కనిపించకుండా పోయారని, దాని వెనుక కారణం ఏంటనీ, నియోజకవర్గంలో చేసిన అవినీతిని కాపాడుకోవడానికి బిజెపితో రూపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా..? అని ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే చెప్పినట్లు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందనే విషయం తేటతెల్లం అయిందన్నారు. స్థానిక మాజీ నాయకులు కొందరు తనపై బురద జల్లి లోలోపల మురిసిపోవాలనుకుంటున్నారని, అలాంటి వారి మైండ్ దొబ్బి కడుపులో కత్తెర్లు, నోట్లో చక్కర్లు పెట్టుకొని విషం కక్కుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కొందరు నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పూర్తి కిందిస్థాయి నుంచి వచ్చిన తనకు ఎవరితో ఎట్లా మాట్లాడాలో తెలుసని, కాంట్రాక్టర్ గా పనిచేసిన అనుభవంతో నియోజకవర్గంలో ఏ పనులు ఎంత నాణ్యతతో చేయాలో కూడా తెలుసు అన్నారు. ఇక నుంచి నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తిగా సమయం కేటాయిస్తామని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిజమైన లబ్ధిదారులకే వర్తింప చేస్తామన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, కాలుకు ముళ్ళు గుచ్చిన తాను దగ్గరుండి తీస్తానని భరోసా ఇచ్చారు. తాను గతంలో చెప్పిన విధంగా మొదటి నుంచి తన వెంట నమ్మకంగా ఉన్న వారికే అన్ని పదవులు వరిస్తాయని, లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తానే బీఫామ్ అందించి గెలిపించుకుంటానని అన్నారు. పూటకో మాట చెప్పే బ్యాచ్ తనకు తెలుసని, అలాంటివాళ్లు కుళ్లుకుంటూ ఉండాల్సిందేనని హితవు పలికారు. అంతేకాకుండా జర్నలిస్టుల ప్లాట్ల తొలగింపు విషయంలో కూడా తన ప్రమేయం ఏమాత్రం లేదని, త్వరలో ఒక ప్రణాళిక బద్ధంగా రిపోర్ట్ తయారుచేసి అర్హత కలిగిన జర్నలిస్టులకు పక్కాగా ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ భాష నాయక్, ఖిల్లా ఘనపురం మండల నాయకులు, సాయి చరణ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం, వహీద్, నాయకులు ఎల్ఐసి కృష్ణ, ఉమ్మల రాములు, సత్యశిలరెడ్డి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ నా కృతజ్ఞతలు

చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 14 (ప్రజా జ్యోతి బ్యూరో)



మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంలో స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలందరికీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.
మంగళవారం అయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా తమ అమూల్యమైన సమయాన్ని పాలమూరు ప్రాంతానికి కేటాయించి ప్రచార సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల, శాసనసభ సభ్యులతో పాటు గత కొన్ని నెలలుగా శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ విజయతీరాల వైపు నడిపించడానికి ఎత్తిన జెండాను దించకుండా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షించి పోలింగ్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరిగేలా చర్యలు చేపట్టిన ఉన్నతాధికారులకు, అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి అయన అభినందనలు తెలిపారు.

బీహార్ మాజీ డిప్యూటి సుశీల్ కుమార్ మోడీ మృతి

క్యాన్సర్‌కు చికిత్స పొందుతూ తుదిశ్వాస

న్యూఢిల్లీ,మే14: బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, రాజ్యసభ మాజీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ (72) కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన చికిత్స పొందుతూ న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర యూనిట్ వెల్లడించింది. తనకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని, ఈసారి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేనని సుశీల్ కుమార్ మోదీ గత నెలలో ప్రకటించారు. ఆ ప్రకటన వచ్చి రోజులు గడవక ముందే సుశీల్ కుమార్ మోదీ మరణించడం ఆ పార్టీని కలచివేస్తోంది. సుశీల్ కుమార్ మోదీ బీహార్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2005 నుంచి 2013 వరకూ బిహార్ ఉప ముఖ్యమంత్రిగానూ.. 2017 నుంచి 2020 వరకూ బిహార్ ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడు కూడా పని చేశారు. సుశీల్ కుమార్ మోదీ మరణంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర సంతాపం ప్రకటించారు. సుశీల్ కుమార్ మోదీ తన జీవితాన్ని బీహార్‌కు అంకితం చేశారన్నారు. బిహార్‌ను జంగిల్ రాజ్ నుంచి బయటకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడంలో సుశీల్ మోదీ కృషి ఎంతో ఉపయోగపడిందని ట్విటర్‌లో పేర్కొన్నారు.

పట్టుమని ఐదు నెలలు కూడా పూర్తి కాకముందే అప్పుడే గోడలంతా నెర్రలు

కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న పంచాయతీ భవనం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 14: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం, ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం గ్రామంలో. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం 12- 1-2024

నాడు ప్రారంభించడం జరిగింది కానీ ఐదు నెలలు కూడా పూర్తి కాకముందే భవనం నెర్రలు బారి కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. అక్కడున్నటువంటి భవనం ప్లేస్ గట్టి పొలం కూడా కాదు నల్లపొలం కాబట్టి ఎప్పుడు ఏం జరుగుతదో అనే గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు గ్రామాధికారులు ఉన్నప్పుడు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంది,దీనిపై స్పందించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు ఉండడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవనం నిర్మించి సంవత్సరం కూడా కాక ముందే ఈ విధంగా మారితే భవిష్యత్లో భవనం పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.దీనిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి భవనం నిర్మించిన కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చేది నేనే..

– వనపర్తి ఎమ్మెల్యే తుడి మెఘా రెడ్డి

వనపర్తి టౌన్, మే 14 (ప్రజా జ్యోతి):
త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చేది

తానేననిహెూమ్మెల్యే తుడి మెఘా రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారంహెూనందిహిల్స్ క్యాంపు కార్యాలయంలో ఆయనహెూట్లాడుతూ.. త్వరలో జరిగేహెూస్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నిర్ణయించిన అభ్యర్థులకు ఎటువంటిహెూ అనుమానాలకు తావు లేకుండా బీఫామ్ ఇచ్చేది తానే నని, గెలిపించుకునే బాధ్యత కూడా తనదేనని ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో ఇతర నాయకులు జోక్యం ఉండబోదని, కష్టపడినహెూ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే అవకాశాలు వస్తాయని, ఇతర పార్టీలోహెూదవులు అనుభవించి, ఇతరుల ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి టిక్కెట్లు ఇవ్వమని ఆయన చెప్పారు.హెూదటి నుంచిహెూన్నికల్లోహెూష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి, సింగిల్ విండోహెూన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్హెూభ్యర్థులందరికీ బీఫామ్ ఇచ్చేది తానేనని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.

భగీరథ జయంతిలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, మే 14 (ప్రజా జ్యోతి):
కృషికి, ప్రయత్నాన్నికి భగీరథుడు మారు పేరని సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని గంగను భువికి తెచ్చి

నిరూపించారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం భగీరథ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మహానుభావుల కృషిని యువత ఆదర్శంగా తీసుకుని అద్భుతాలు సృష్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మురళీ సాగర్, మర్రికుంట శ్రీను, నాగేంద్రం, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967